www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 64 ఆదివారం, నవంబర్ 30, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత**

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

**కర్నూలు,29 :** కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటే కల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెం డు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి మిగతా2లో...



## తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

**- ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో రెడ్ అలర్ట్..!**

**అమరావతి,29 :** శ్రీలంకలో విధ్వంసం సృష్టిస్తున్న దిత్వా తుఫాన్ భారత్‌లోని తీర ప్రాంతాలను ముంచెత్త నుంది. రాబోయే 24 గంటల్లో ఈ తుఫాన్ తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లో తీరం దాటనుంది. శ్రీలంకలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమైన ఈ తుఫాన్ నవంబర్ 30 ఉదయానికల్లా తీరం దాటే అవకాశముంది. మిగతా2లో...

## కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

- కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ
- ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు
- 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి






## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్ 29:** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని మిగతా2లో...

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

**- అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం - ఫేక్ కాల్స్ ఎత్తి సమాచారం ఇవ్వరాదు - అనుమానం ఉటే 1930కు ఫిర్యాదు చేయాలి - ప్రజలను అప్రమత్తం చేసిన హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్**

**హైదరాబాద్,నవంబర్ 29:** డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటి స్తూ కాల్‌చేసే మోసగాళ్లు, మనీ మిగతా2లో...






## భూములు అమ్ముకునే కుట్ర

**గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ వ్యాపారం**

**సిఎం రేవంత్‌పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ ఆరోపణలు**

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

- ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం
- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు
- వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..


- 123 మంది దుర్మరణం




## తిరుమల కల్తీనెయ్యి కేసు

- మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు





## తెలంగాణలో రాజకీయ కోలాహలం

**ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**

**హైదరాబాద్,నవంబర్ 29 :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన మిగతా2లో...

## 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**






## కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

**కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు**

**కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు**

**కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,నవంబర్ 29 :** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలం గాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ ంలో పాల్గొనని వారు కేసీ ఆర్‌ను విమర్శిస్తున్నారని మండిప డ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లా డుతున్నారని.. అడ్డమైన మాటలు కొం దరు మాట్లాడు తున్నా రంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకో కపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ మిగతా2లో...

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్ ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**హన్మకొండ,నవంబర్ 29 :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమా నాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటిం చారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీ క్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృ త్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి.మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 29 :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

## - మరో 11మందిని నిందితులుగా చేర్చిన అధికారులు

**తిరుమల,నవంబర్ 29 :** తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది.

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

**బెంగళూరు,నవంబర్ 29 :** కర్నాటక సీఎం సిద్ధరామయ్య ఇంట్లో ఇవాళ డిప్యూసీ సీఎం డీకే శివకుమార్ బ్రేక్‌ఫాస్ట్ చేశారు. గత కొన్నాళ్ల నుంచి కర్నాటకలో అధికార మార్పిడి జరిగే అవకాశం ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించు కున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శివకుమార్ సీఎం బాధ్యతలు అప్పగిస్తారన్న వార్తలు వ్యాపిస్తు న్నాయి.ఆ ఇద్దరు నేతల భేటీ కీలకంగా మారింది. డీకే శివకుమార్‌తో ఇవాళ బ్రేక్‌ఫాస్ట్ చేశానని సీఎం సిద్ధరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కావేరి రెసిడెన్స్‌లో సీఎం సిద్ధరామయ్యతో ఉదయం అల్పహారం తీసుకున్నట్లు శివకుమార్ కూడా ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వ ప్రాధాన్య తలు, ముందున్న సవాళ్ల గురించి చర్చించనున్నట్లు ఆ పోస్టులో పేర్కొన్నారు.ఉప్మా, ఇడ్లీ, కేసరీ బాత్ తింటున్న ఆ ఇద్దరు ఫోటోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే శివకుమార్ వైపు కాంగ్రెస్ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు కొన్ని విశ్వాస వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే బ్రేక్‌ఫాస్ట్ భేటీలో శివ-సిద్దు ఫార్ములా బయటకు వస్తుందని కొందరు భావిస్తున్నారు.అధికార మార్పిడి జరిగే వరకు మాత్రం ఇద్దరు నేతలు తమ పదవుల్లో కొనసాగనున్నారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

# తీరం దాటనున్న దిత్వా తుఫాన్..

(మొదటి పేజీ తరువాయి)

అందుకని ఈ రెండు రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతానికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ ప్రస్తుతం ఉత్తరం, వాయువ్యం దిశగా దూసుకొస్తుంది. దాంతో.. తమిళనాడు, పుదుచ్చేరితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు భారీ వర్ష సూచన పొంచి ఉంది. నవంబర్ 30న దిత్వా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరిలో జాతీయ విపత్తు నియంత్రణ బృందాలు రంగంలోకి దిగాయి.

# శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..

**శ్రీలంక,నవంబర్ 29 :** దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు.శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# భూములు అమ్ముకునే కుట్ర

**సిద్దిపేట,నవంబర్ 29 :** గ్లోబల్ సమ్మిట్ పెట్టి భూములు అమ్ముకునేందుకు రేవంత్‌రెడ్డి ప్లాన్ చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం రియల్ వ్యాపరమం కోసమే ఈ సమ్మిట్ అని ఆరోపణలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..నవంబర్ 29వ తేదీ ఒక చరిత్ర.. ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు ఇదని చెప్పుకొచ్చారు. ఉద్యమానికి సిద్దిపేటకు అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. సిద్దిపేటలో జరిగిన ఉద్యోగుల గర్జన ఒక చరిత్ర అని వివరించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఒక చరిత్ర.. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.'తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ సీఎం కేసీఆర్ పోరాడారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కేసీఆర్ పోరాటం గురించి మూర్ఖంగా మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9వ తేదీ తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ దీక్ష ఫలితమే. మిలియన్ మార్చ్ మా వంతు.. మిలియన్‌ల కొద్దీ డబ్బు మూటలు కట్టి ఢిల్లీకి పంపుడు కాంగ్రెస్ వంతు. తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డికి కోదండ రామ్ దగ్గర అయ్యారు. మన నిధులు, మన నీళ్లు మనకు దక్కేలా చేసింది కేసీఆర్. హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవ రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇటీవల మరణించిన ఉద్యమకారుడు అందెశ్రీకి నివాళులు అర్పించారు నాయకులు. అంతకుముందు దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా నుంచి పొన్నాల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు.

# ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**-భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్)** :సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్లు భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు తెలిపారు. శనివారం నామినేషన్ల గడువు ముగిస్తుండడంతో మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రాన్ని ఆయన సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. ఈనెల 11న జరగబోయే మొదటి విడత సర్పంచ్ ఎన్నికలను ఏలాంటి గొడవలకు తావు లేకుండా, మంచి వాతావరణంలో సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. మండలంలో రౌడీ షీటర్లు ఎన్నికల్లో ఎలాంటి గొడవలు సృష్టించొద్దన్నారు. అలాంటి వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తూ..వారిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. బెల్ట్ షాప్ ల యజమానులు ఎన్నికల దృష్ట్యా మద్యాన్ని విక్రయించవద్దన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్):**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-ఎ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171-బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171-సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171-ఇ 171-ఎఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలో గులాబీ జెండా విజయం తథ్యం

**మండల పార్టీ అధ్యక్షులు రమణా రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ గోవింద్ నాయక్**







**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29( పీపుల్స్ న్యూస్)** :రాబోయే స్థానిక ఎన్నికలో తెలంగాణ రాష్ట్రము అంతట భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు .ప్రస్తుతం రాష్ట్రం అంతట పాలన అస్తవ్యస్తంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర ప్రజలందరూ మరల రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని కెసిఆర్ పాలన రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహాక నిర్వహణ సమావేశంలో భాగంగా శనివారం రోజు మండలంలోని నారాయణగిరి పల్లె గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోరే రాజబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల పార్టీ లింగాల రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మండలంలోని అనేక స్థానాలలో పార్టీ విజయం సాధించిందని గతంలో జడ్పిటిసి,ఎంపీటీసీ,ఎంపీపీ సైతం మరియు సర్పంచులు వార్డు సభ్యులను సైతం అధిక స్థానంలో గెలుచుకున్నామని మళ్లీ ఇప్పుడు కూడా జరగబోయే స్థానిక ఎన్నికల్లో అధిక సంఖ్యలో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గ్రామంలో పార్టీ ఎంతో బలంగా ఉంది అని పార్టీ కోసం కష్టపడి వారందరికీ రాబోయే రోజుల్లో పార్టీ సుమచిత స్థానం కల్పిస్తుందని అందరికీ పార్టీలో తగిన విధంగా ప్రాధాన్యం కల్పిస్తామని తెలియజేసి గ్రామానికి చెందిన కోరే జ్యోతి ని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ గ్రామ పార్టీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ కోరే జ్యోతి ని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కోరే జ్యోతి ని సర్పంచిగా పార్టీ బలపరిచిన 8 మంది వార్డు సభ్యులను అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోరే రాజబాబు, రౌతు విజేందర్ రెడ్డి,అలి మియా,నరికే రాజ్ కుమార్, కోరే రవి,సిలువేరు సారంగపాణి,జూపాక శంకర్, ఎండి మున్ను,చిలువేరు కార్తీక్ ఓదేలు,నితిన్,పొన్నాల సుమన్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

**తక్షణమే సొసైటీ లను పునరుద్ధరణ చేయాలి: కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర 4 వ మహాసభ లో రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29(పీపుల్స్ న్యూస్)**(సూర్యాపేట )ములుగు :ములుగుజిల్లా లో కల్లు గీత సొసైటీ లను ఏజెన్సీ పేరుతో గత 25 సంవత్సరాలనుండి రద్దు చేయడం వలన అక్కడ గీత వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు ఎటువంటి సంక్షేమ పథకాలు అందక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తాటి చెట్ల పైనుండి పడిన ఎటువంటి ఎక్స్ గ్రేషియా అందటం లేదని అలాగే 50 సంవత్సరాలు నిండిన వారికీ వృత్తి పింఛన్ కూడ అందటం లేదని అన్నారు.. గత ప్రభుత్వం లో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు ఇప్పుడు అమలు చేయాలనీ అన్నారు.. ఈ ఏజెన్సీ సమస్య ను ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కారం చేయకపోతే రాష్ట్ర మహా సభ ల స్పూర్తితో ఉద్యమాలకు సిద్ధం అవుతామని అన్నారు..

# నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

**అభ్యర్థి వెంట ఇద్దరు బలపరిచే వ్యక్తులు మాత్రమే రావాలి**

**-తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ రాజు, ఎంపీడీవో మూడు రాజు**




**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29( పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు వహించాలని తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ చల్ల రాజు, ఎంపీడీవో మూడు రాజు లు సూచించారు. నామినేషన్ దాఖలు పై వెంకటాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో శనివారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.నామినేషన్‌తో పాటు ఇద్దరు సాక్షులతో సెల్ఫ్ డిక్లరేషన్ దాఖలు చేయాలని ,ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్‌ను దాఖలు చేయడంలో విఫలమైతే, అతను/ఆమె దానిని నామినేషన్ వేసే చివరి తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు దాఖలు చేయాలని పేర్కొన్నారు. డిక్లరేషన్ కోసం అఫిడవిట్ కానీ, నోటరీ కానీ అవసరం లేదని తెలిపారు. అన్ని నిలువు వరుసలను పూరించాలి. ఏ కాలమ్‌ను ఖాళీగా ఉంచకూడదన్నారు. ఏదైనా వస్తువుకు సంబంధించి అందించడానికి సమాచారం లేకుంటే, సందర్భానుసారంగా నిల్ లేదా వర్తించదు అని పేర్కొనాలన్నారు.పోస్టల్, బ్యాంక్ ఖాతా లేదా ఇతర బ్యాంక్ లలో ఖాతాలు అయినా నామినేషన్ వేసే అభ్యర్థి నూతన బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా జత చేయాలన్నారు. సర్పంచ్, వార్డ్ మెంబర్ సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుందని సూచనలను నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పకుండా పాటించాలని అన్నారు.

# ఆశీర్వదించి ఆదరించండి..ప్రజాసేవ చేసే భాగ్యాన్ని కల్పించండి

**-కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల విజయ-రవీందర్ దంపతులు**

**-శనివారం నామినేషన్ దాఖలు**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్):**మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి, ఆదరించాలని, గ్రామ సర్పంచ్ గా గెలిపించి ప్రజాసేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చాట్ల విజయ-రవీందర్ దంపతులు మొగుళ్ళపల్లి గ్రామ ప్రజలను వేడుకుంటున్నారు. శనివారం చాట్ల విజయ-రవీందర్ లు నామినేషన్ వేశారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ ప్రజాదారణ కలిగిన నాయకుల కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వేట కొనసాగించారు. ఈ క్రమంలో అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా పేరున్న చాట్ల విజయ-రవీందర్ ను మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. చాట్ల విజయ భర్త రవీందర్ మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తూ, నిరుపేద ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ..ప్రజలలో మంచి గుర్తింపు పొందాడు. కుల, మతాలకతీతంగా చాట్ల రవీందర్ చేస్తున్న సేవలను మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రజలు నిరంతరం కొనియాడు తుంటారు. చాట్ల విజయ-రవీందర్ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో ప్రత్యర్థి పార్టీలలో సర్పంచ్ గా పోటీ చేయడానికి అభ్యర్థులు ఎవరు ముందుకు రావడం లేదు. దీన్ని బట్టి చూస్తే చాట్ల విజయ-రవీందర్ కు ప్రజలలో ఉన్న ప్రజాధారణ ఏంటో స్పష్టమవుతుంది. ప్రత్యర్థి పార్టీలపై ఆయన ప్రభావం ఎంత ఉందో తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రత్యర్థి పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. తన సేవలతో ప్రజల మనసును గెలుచుకున్న ఆర్ఎంపీ వైద్యుడు డాక్టర్ రవి సతీమణి సర్పంచ్ గా పోటీ చేస్తుండడంతో ప్రజలంతా ఆమె వైపు మొగ్గుచూపడం విశేషం.

# నాయక పోడు తెగలో ఉన్నటువంటి ప్రతి ఆదివాసి బిడ్డ ఉద్యమించవలసిన అవసరం ఉంది











**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్):**ముఖ్యముగా నాయక పోడ్ లందరం చైతన్యమై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల లతో మన అభివృద్ధి నిధుల సమీకరణ సంప్రదాయాల పరిరక్షణ జనాభాలకు అనుగుణంగా దేశ రాష్ట్ర జనాభాలో మన జాతి అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కోసం మన వాటా మనకు దక్కేంతవరకు ఉద్యమించాల్సిన బాధ్యత నాయక పోడ్ తెగ లో ఉన్నటువంటి ప్రతి ఆదివాసి బిడ్డ ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అదే సందర్భముగా ఎన్నో దశాబ్దాలుగా మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ వనదేవతలు గద్దెలకు చేరకముందే ఒక్కరోజు, రెండు రోజుల ముందుగానే సమ్మక్క సారలమ్మ వనదేవతలు ఆడిబిడ్డ ఆదివాసి లక్ష్మీదేవరా ముందే వచ్చి గద్దెలు తొక్కుతుందని అట్లాంటి ఇలవేల్పు లక్ష్మీదేవర లకు, మేడారంలో వనదేవతల ప్రాంగణాన్ని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వాలు సమ్మక్క సారక్కల ఆడబిడ్డ లక్ష్మీదేవరాలకు విడిది కేంద్రాలు ఏర్పాటు చేసే దానికి కనీసం ఆ దిశగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయక పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్య నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇన్చార్జ్ గాలి సమ్మయ్య నాయక పోడ్ ఆదివాసీ నాయకపోడ్ దెబ్బ విద్యార్థి విభాగం తెలంగాణ స్టేట్ ఇన్చార్జి ఉనేని మధు నాయక పోడ్ దెబ్బ మహిళ విభాగం స్టేట్ ప్రచార కో కన్వీనర్ తైనవేణి సరోజన నాయకపోడ్, తెగలో ఏఎస్ ఐ గుర్రం యాదగిరి, నాయకపోడ్ దెబ్బ న్యాయ విద్యా పరిశోధక విభాగం జాతీయ నాయకులు గుంటి రాజు నాయకపోడ్ దెబ్బ కూలి కార్మికుల హక్కుల విభాగం ఉమ్మడి జిల్లాల కన్వీనర్ అరిగేల స్వామినాద్ నాయకపోడ్ దెబ్బ యువసేన విభాగం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ముసలి కనకయ్య,నాయకపోడ్‌స్థానిక గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు రమేష్ నాయకపోడ్, దెబ్బ మహిళా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకురాలు పెద్ది రామక్క నాయకపోడ్, వేలాది మంది నాయక పోడ్ ప్రజలు హాజరైనారు. సామాజిక న్యాయ కృతజ్ఞతలతో గుర్రపు రామన్న నాయక పోడ్ ఆదివాసి నాయక పోడ్ దెబ్బ ములుగు జిల్లా కో చైర్మన్

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**




**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్) :**గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీ లను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కర దీపికలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో విద్యార్థుల సందడి





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్)** :వెంకటాపూర్ (రామప్ప) ములుగు జిల్లా వెంకటపూర్ మండలంలోని ప్రపంచ ప్రఖ్యాత గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో శనివారం విద్యార్థుల సందడి నెలకొంది. కరీంనగర్ ఎస్పీఆర్ పాఠశాల నుంచి రామప్ప సందర్శనకు రాగా.. విద్యార్థులకు ఆలయ చరిత్ర, శిల్పకళా వైభవం, కట్టడ నిర్మాణ విశిష్టతలను గుర్తు చేస్తూ టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ఆసక్తికరంగా వివరించారు. చాలా శతాబ్దాల క్రితం నిర్మించబడిన రామప్ప దేవాలయం ప్రత్యేకతలు, శిల్పాల లోతైన అర్థాలు, ఎత్తైన నృత్యభంగిమల శిల్పాలు, బ్లాక్ బేసాల్ట్ రాయి చెక్కిన గణపతి విగ్రహం వంటి విషయాలను విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. దేవాలయ నిర్మాణంలో ఉపయోగించిన తేలికపాటి 'ఫ్లోటింగ్ బ్రిక్స్' గురించి కూడా వెంకటేష్ వివరించగా విద్యార్థులు ఆశ్చర్యంతో స్పందించారు. ఈ సందర్శనం ద్వారా విద్యార్థుల్లో భారతీయ శిల్పకళ, చరిత్రపై అవగాహన పెరుగుతోందని ఉపాధ్యాయులు తెలిపారు."

# ఉద్యమ కారున్ని సత్కరించిన యువజన నాయకులు ఉదయ్..!!

### దీక్ష దివస్ సందర్భంగా ఉద్యమకారుడైన బొడ్డు రవీందర్ ను సత్కరించిన ఉదయ్



**గోదావరిఖని నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్):** దీక్ష దివస్ సందర్భంగా బి ఆర్ ఎస్ యువజన నాయకులు సార్ల ఉదయ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 45 రోజులు జైలు జీవితం గడిపి ఎన్నో కేసులను భరించి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ ని శాలువాతో సత్కరించారు , ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ ఉద్యమ జ్ఞాపకాలతో పాటు ఇటీవలి కాలంలో పార్టీ కోసం గోదావరి తల్లి కన్నీటి గోస పాదయాత్ర తో పాటు గా రెండు రోజుల క్రితం గుంపుల చెక్ డ్యామ్ దగ్గర 50 మంది కి పైగా కాంగ్రెస్ గుండాలు బెదిరించిన కూడా భయపడకుండా ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా నిర్భయంగా వారిని ఎదిరించి నిలబడ్డ నికార్సైన ఉద్యమ కారుడు బొడ్డు రవీందర్ ని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సార్ల ఉదయ్ , ఎర్రోల్ల రాజు , కుంచం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు ఘన సన్మానం








**రాచకొండ, క్రైమ్ బ్యూరో, నవంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన చైతన్యపురి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. నిరంజన్, అంబర్ పేట్ అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. మన్మధ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎన్. ప్రసాద్ రావు లు శనివారం రాచకొండ పోలీస్ కార్యాలయంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పెన్షన్ , ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, ఎఏఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ ఏఓ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాకారం అవడంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ముఖ్య భూమిక

### అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్





**సికింద్రాబాద్, నవంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రం సాకారం అవడంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 2009లో చేపట్టిన దీక్ష ముఖ్య భూమిక పోషించిందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ భవన్ లో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ పిలుపు మేరకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలివెళ్ళారు. అడ్డగుట్ట నుండి బైక్ ర్యాలీగా వెళ్ళి దీక్షలో పాల్గొనడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు., ఆ దీక్ష మూలంగానే అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కదలిక మొదలైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, సత్తయ్య గౌడ్, దాసరి శ్రీనివాస్ , శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, పొన్నాల రాజు,అమర్, దేవయ్య, ఇస్మాయిల్,రామప్ప,నర్సింగ్,మహేందర్, గోనె,రమేష్, మల్లేష్, శంకర్, రామస్వామి, అల్లా బ, సుధాకర్, వెంకటేష్ ,భాగ్య, మహేశ్వరి, రజిని, రమా, చిన్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పరిశుభ్రత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

### 220 కోట్లతో 24గంటలు త్రాగునీటి సరఫరాకు శ్రీకారం
### రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, నవంబర్ -29, (పీపుల్స్ న్యూస్)** ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు.డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు..!!

### కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చాడో అంటూ దీక్షకు దిగిన రోజే దీక్షా దివాస్
### చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించాడు కేసీఆర్
### మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్.








**గోదావరిఖని నవంబర్ 29 (పీపుల్స్ న్యూస్):** తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్ది... తెలంగాణ నలుదిశలను ఏకం చేసీ ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని రణగర్జన చేసిన రోజే దీక్ష దీవస్ అని మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. దీక్ష దీవాస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ పోరాట స్పూర్తి మరువలేనిదిఅన్ని వర్గాలను ఒక్క త్రాటిపైకి తెచ్చి సకల జనుల సమ్మెతో డిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికీ మరువలేంచరిత్ర లో మరచిపోలేని ఈరోజు నంబర్ 29 అన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షకు దిగిన రోజు చరిత్రలో మర్చిపోలేన్నారు.ప్రతి తెలంగాణ బిడ్డ గుర్తుంచు కోవాల్సిన రోజు దీక్షా దివాస్ అన్నారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందని త్యాగాల పునాదుల మీద తెలంగాణ వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక రాస్తారోకోలు,ధర్నాలు,పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నా మని ఇప్పుడున్న కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ జనగామ కవిత సరోజినీ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ , బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ దొమ్మేటి వాసు,జక్కుల తిరుపతి, నారాయణదాసు మారుతి పిల్లి రమేష్ నీరటీ శ్రీనివాస్ గుంపుల లక్ష్మి గుర్రం పద్మ కోడి రామకృష్ణ కిరన్ జీ చింటూ యాసర్ల తిష్మెతి ఓదేలు ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించాలి

### దుండిగల్ ఎమ్మార్వో కు వినతి







**కుత్బుల్లాపూర్, నవంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రభుత్వ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ అన్నారు. దుండిగల్ మండలం, మల్లంపేట గ్రామం సర్వేనెంబర్ 258(4.5 ఎసీ)55(1ఎసీ) ప్రభుత్వ భూమిని చిన్నచిన్న ఆక్రమణలు తొలగించి, ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల లేక రైతు బజార్ , బస్సు డిపో కోసం స్వాధీనం చేసుకొని వినియోగించాలని శనివారం దుండిగల్ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ , ఆంజనేయులు మాట్లాడుతూ మాల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 258 నందు4.25 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. ప్రభుత్వ భూమి నందు నాలుగు ప్రాంతాల్లో జరిగినాయి. ప్రభుత్వ భూమి నందు గతంలో రైతు బజార్ కోసం పనులు కూడా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వ భూమి నందు దాదాపు ఎకరం వరకు ఆక్రమణ అక్రమ నిర్మాణాలు చోటు చేసుకున్నాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని ఉన్న 4.25 ఎకరాల (100 కోట్ల విలువైన) ప్రభుత్వ స్థలం 90% ఖాళీగా ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడం వల్ల రోజు ఆక్రమణకు గురవుతుందని, ఇట్టి విలువైన ప్రభుత్వ స్థలం మల్లంపేట ప్రభుత్వ పాఠశాల ప్రతి వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల మునిగిపోతుందని, ప్రభుత్వ పాఠశాలకి , గతంలో రైతు బజార్ కోసం కేటాయించిన విధంగా దీనిని కేటాయించడమే కాకుండా ఫెన్సింగ్ వేసి రక్షించాలన్నారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆనుకొని షెడ్యూ నిర్మించి వ్యాపారం చేస్తున్న వాటిని కూల్చివేయాలన్నారు. ఇటీవల వెంచర్ వారు ఫెన్సింగ్ వేసిన దాంట్లో కూడా కొద్ది స్థలము వస్తుంది. కావున తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి ఆక్రమణలను తొలగించడమే కాకుండా ప్రభుత్వ భూమిని పాఠశాల/రైతు బజార్ కోసం కేటాయించడం ద్వారా ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడమే కాకుండా, ప్రజా అవసరాలకు వినియోగించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. సర్వే నెంబర్ 55 ప్రభుత్వ స్థలం సర్వే చేసి గుర్తించి, టెంపుల్ నందు బస్సు పార్కింగ్ కి సరిపోవడం లేదు , మల్లంపేటకు వచ్చే బస్సుల పార్కింగ్ కోసం/ బస్ స్టాప్ కోసం కేటాయించాలని కోరారు. సర్వే నెంబర్ 55 ప్రభుత్వ భూమి పక్కనే రెండు వెంచర్లల్లో కొద్దిగా కలిసి ఉన్నది కాబట్టి సర్వే చేసి దాన్ని కూడా పరిరక్షించాలన్నారు. ఇదే సర్వే నెంబర్లు షాపులను తొలగించి ఈ భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు..తక్షణమే స్పందించిన వారు ఎమ్మార్వో తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ,ప్రజా అవసరాలకి ఉపయోగపడే విధంగా రక్షించడమే కాకుండా వినియోగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పండు, హరిదాస్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్.





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ముఠా తగాదాలతో అశాంతి రేపుతున్న అసాంఘిక శక్తులపై నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్ కఠిన చర్యలు తీసుకున్నారు. పది ప్రధాన ముఠాలకు చెందిన సభ్యులను ఆయన టీజీఐసీసీసీకి పిలిపించి.. అదనపు జిల్లా మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో ప్రత్యేక కోర్టు నిర్వహించారు. నగరంలోని సౌత్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ పరిధిల్లో ఆధిపత్య పోరు కోసం ఘర్షణ పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతూ, ప్రత్యర్థి ముఠాలపై దాడులకు తెగబడుతున్న వారిని పోలీస్ కమిషనర్ విచారించారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 126 కింద 86 మందిని కమిషనర్ బైండోవర్ చేశారు. రాబోయే ఏడాది కాలం పాటు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడబోమని, సత్ప్రవర్తనతో ఉంటామని వారి చేత సెక్యూరిటీ బాండ్లు రాయించుకున్నారు. బాండ్ రాసిచ్చిన కాలపరిమితిలోపు ఎవరైనా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సీపీ సజ్జనర్ హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్‌ను రద్దు చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీ కె.అపూర్వారావు, సంబంధిత ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు

## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలం పొడిగింపు



**అమరావతి, నవంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పదవి కాలం మరో మూడు నెలలు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ నెలాఖరుతో విజయానంద్ పదవీకాలం ముగియనుంది. అయితే, అతని పదవీకాలం మరో మూడు నెలలు పొడిగించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందిఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి కాలాన్ని కేంద్రం మరో మూడు నెలలు పొడిగించింది. కొద్దిసేపటి క్రితం దీనికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్రం జారీ చేసిందిఆంధ్రప్రదేశ్ ఎనర్జీ రంగంలో 14 సంవత్సరాల అనుభవం కలిగిన అధికారి విజయానంద్. 2024 డిసెంబర్‌లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 'ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ–2024' రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పాలసీ రాష్ట్రాన్ని 160 రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చే లక్ష్యాన్ని పెట్టుకుంది. అలాగే, తుఫానుల సమయంలో ఎనర్జీ సరఫరాను నిర్వహించడంలో ఆయన తీరుకు ప్రశంసలు అందుకున్నారు.

## విశాఖకు గూగుల్ పెద్ద గేమ్ ఛేంజర్



**తిరుమల:** విశాఖపట్నంకు గూగుల్ సంస్థ రావడంతో పెద్ద గేమ్ ఛేంజర్‌గా మారబోతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుఅన్నారు. సినీనటులు శ్రీకాంత్, అశోక్‌తో కలిసి శుక్రవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... గతంలో మైక్రోసాఫ్ట్ సంస్థ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు అద్భుతమైన మార్పులు జరిగాయని గుర్తు చేశారు. సైబరాబాద్ వంటి నగరం ఏర్పాటు కావడంలో మైక్రోసాఫ్ట్ కీలకంగా వ్యవహరించిందన్నారు.ఇదే తరహాలో గూగుల్ రాకతో విశాఖపట్నం కూడా ప్రపంచగుర్తింపు నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. రిలయన్స్, టీసీఎస్ వంటి అనేక సంస్థలు విశాఖవైపు చూస్తున్నాయన్నారు. కాగా, ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

## తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమల ( ) లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిదర్శనానికి 18 కంపార్టుమెంట్లలో వ వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం ( అవుతుందని ఆలయ అధికారులు వివరించారు.శుక్రవారం 70,044 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా 25,559 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం ..తెనాలికి చెందిన రామకృష్ణ కిలారి అనే భక్తుడు టీటీడీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం గా అందించారు. ఈ మేరకు దాత తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలోఅదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

## సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసు

**నెల్లూరు, నవంబరు29 :** సీపీఎం నేత పెంచలయ్య హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజానాట్యమండలి రూరల్ డివిజన్ అధ్యక్షుడుగా పనిచేస్తున్నారు పెంచలయ్య. ఈ కేసుకు సంబంధించి నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాసరావు కీలక విషయాలు వెల్లడించారు. పెంచలయ్య తన కుమారుడితో కలిసి బైకుపై వెళ్తుండగా పది మంది అటకాయించారని.. వారందరూ మూడు బైకులతో వెంబడించారని తెలిపారు. పాతకక్షలు, గంజాయికి వ్యతిరేకంగా పెంచలయ్య పోరాటం చేశారని గుర్తుచేశారు. అలాగే ఓ ఆలయ నిర్వాహణపై గొడవలు కూడా ఆయన హత్యకు కారణమని వివరించారు. అరవ కామాక్షమ్మతో పాటు నిందితులపై రౌడీషీట్లు, పాత కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసుల్లో వారికి బెయిల్ రద్దు అయ్యేలా చూస్తామని చెప్పుకొచ్చారు. ఓ నిందితుడు జేమ్స్ కత్తితో పోలీసులపై దాడి చేశారని.. ఈ క్రమంలో ఆదినారాయణ అనే పోలీసు కానిస్టేబుల్‌కు తీవ్రగాయమైందని తెలిపారు. త్రుటిలో ఆయనకు ప్రాణాపాయం తప్పిందని అన్నారు.

## హెచ్.ఏ.ఎల్.సి.ఓ.పి మురళీకృష్ణ కూతురి వివాహం లో పాల్గొన్న హెచ్.ఏ.డబ్ల్యూ యూనియన్ కూటమి నాయకులు

**కూకట్ పల్లి, నవంబర్ 29, (పీపుల్స్ న్యూస్ ) :** హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చీఫ్ అఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ కూతురు వివాహం కొంపల్లి లో ని హైన్దవా నిమంత్రన్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనిన్ కూటమి అధ్యక్షులు , కన్వీనర్ కె. వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్స్ కర్కనాగరాజు ,గణేష్, కోశాధికారి జి.వి.ప్రవీణ్, జాయింట్ సెక్రటరీ వడ్డే నాగార్జున తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.



## వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం

**అమరావతి, నవంబర్ 29:** సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.(శనివారం) రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు.156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు.రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు.అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు.ఆ భూముల విషయంలో ఇబ్బంది లేదు: నారాయణ అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుం టోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు, లంక భూములపై చర్చించను న్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ప్లాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాల నేపథ్యంలో అన్ని వెరిఫై చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు.లంక భూముల విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు. ఉదయం 9 గంటలకు సమావేశమంటూ సమయమిచ్చామని.. అయితే కొందరు రైతుల ఆలస్యంగా వచ్చారని తెలిపారు. వచ్చే సమావేశం నాటికి అందరినీ పిలుస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



## ఆ జిల్లాలను అలర్ట్ చేయండి దిత్వా తుఫానుపై అధికారులతో హోంమంత్రి

అమరావతి, నవంబర్ 29: నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత (శనివారం) సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు.అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.



## కర్నూలు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం

**అమరావతి, నవంబర్ 29:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గురికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆరాకర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు.మంత్రుల దిగ్భ్రాంతి కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఘటన జరగడం ఎంతో బాధాకరమని.. మృతుల కుటుంబాలకు మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు సంతాపం తెలిపారు.



## ఇన్ఫర్మేషన్ యాక్ట్‌తో సాధికారత కల్పన

చిత్తూరు: దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్– 2005 ముఖ్య ఉద్దేశమని డీఆర్ఓ కే.మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ప్రత్యేక సమావేశ మందిరంలో ఇన్ఫర్మేషన్ యాక్ట్ –2005 అనే అంశంపై జిల్లా అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రాంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధిం చిన సమాచారాన్ని తెలుసుకునే హక్కు సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కుకు సంబంధించిన నియమ నిబంధనలు విధివిధానాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఈ చట్టంలో ఆరు భాగాలు 31 సెక్షన్లు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సహాయ ప్రజా సమాచార అధికారి (ఏపీఐఓ) ప్రజా సమాచార అధికారి (పీఐఓ), అపిలేట్ అధికారి పేర్లను ప్రతీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే సమాచార హక్కు చట్టానికి సంబంధించి రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. గతంలో లేకపోయినా ఇప్పటినుండి అయినా కార్యాలయంలో బోర్డులను, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.అనంతరం రిటైర్డ్ తహసీల్దార్ రఘుపతి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కింద ఎవరైనా ఏదైనా అడగవచ్చునని, దానికి సంబంధించి ఐదు రోజులలో వివరణ ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ నియంత్రణలోని కార్యాలయాలు సెక్షన్ టు పరిధిలోకి వస్తాయని తెలిపారు. సమాచారం హక్కు చట్టం అనగా రికార్డులు పత్రాలు అభిప్రాయాలు సలహాలు ఉత్తర్వులు డేటా అమలులో ఉన్న మరి చట్టం ప్రకారం ప్రభుత్వ యంత్రాంగం సంపాదించదగిన ఏ ప్రైవేటు సంస్థకు సంబంధించిన సమాచారమైన సెక్షన్ (2) ఎఫ్ కింద వస్తుందని తెలిపారు. పౌర సమాచార అధికారి నుండి నిర్ణీత సమయంలో సమాచారం అందని మరియు పౌర సమాచార అధికారి తీసుకున్న నిర్ణయంతో అసంతృప్తి చెందినవారు ఈ కాల పరిమితి ముగింపు తర్వాత లేక నిర్ణయం అందిన 30 రోజులలో సదరు పౌర సమాచార అధికారికి యంత్రములో సీనియర్ హోదాలో ఉన్న అధికారికి మొదటి అపిల్ను సెక్షన్ 19 (1) కింద అప్పీల్ ను సమర్పించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, సమాచార హక్కు చట్టం 2005 చూస్తున్న అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పరకామణి కేసు త్వరలోనే దుష్ట చతుష్టయం జైలుకెళ్లడం ఖాయం

**తిరుపతి, నవంబర్ 29:** తిరుమల పరకామణి కేసుకు సంబంధించి టీడీపీ నేత, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు రాజీ తీర్మానం జరిగిన పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పక్కన కూర్చుని ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోను ఈ సందర్భంగా పట్టాభి బయటపెట్టారు. నిజమైన దుష్ట చతుష్టయం వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, చెవిరెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలే అంటూ కామెంట్స్ చేశారు. చోరీ బయటపడిన ఏప్రిల్ 19 నుంచే ఆ కేసును నీరు గార్చటానికి వీరందరూ పూనుకున్నారని ఆరోపించారు. అందుకే కేసు పెట్టేప్పుడే 379, 381 మాత్రమే పెట్టారని.. సెక్షన్ 409ని ఉద్దేశపూర్వకంగా పెట్టలేదని మండిపడ్డారు.జగన్ మోహన్ రెడ్డికి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన తిరుమల వన్ టౌన్ సీఐ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. ఏప్రిల్ 29న దొంగతనం బయటపడితే. మే 12న, మే 18న ఆస్తులు రాయించుకున్నారని. మే 30న చార్జిషీట్ వేశారన్నారు. జూన్ 19న టీటీడీ పాలకమండలి సమావేశంలో టేబుల్ అజెండాగా పెట్టారని ఆయన తెలిపారు. చార్జిషీట్ వేయక ముందే ఆస్తులు ఎలా రాయించుకుంటారని ప్రశ్నించారు. పరకామణి చోరీ వెనుక వీరు లేకపోతే... ఇంత త్వరత్వరగా ఎందుకు స్పందించారని నిలదీశారు. టీటీడీ రూల్ నెంబర్ 159 ప్రకారం ఆస్తులు రాయించుకోవాలంటే 30 రోజుల ముందు పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని. అలా ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు. టీటీడీ ఛైర్మన్‌గా భూమన కరుణాకర్ రెడ్డి అయిన వెంటనే లోక్ అదాలత్‌లో రాజీకి తీర్మానం చేశారని పట్టాభి అన్నారు.అలాగే.. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి ఆస్తులు 2004లో తుడా ఛైర్మన్, 2006లో టీటీడీ ఛైర్మన్ కాక ముందు ఎంత? ఆ తరువాత ఎంత అనే వివరాలను మీడియా సమావేశంలో పట్టాభి వెల్లడించారు. 2004కు ముందు రెండు చిన్న ప్లాట్లు ఉన్న భూమన కరుణాకర్ రెడ్డికి ఆ తరువాత కోట్ల రూపాయలు విలువ చేసే ఎకరాలకు ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డి, అభియనయ్ రెడ్డిల ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తులు కొన్న సంవత్సరాలను చూడమ ంటూ మీడియాకు చూపించారు.అబద్ధాలను తడబడకుండా చెప్పే వైసీపీ స్కూళ్లకు ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి అని... ఆయన శిక్షణలో వీరంతా తడబడకుండా అబద్ధాలు చెప్పటంలో దిట్టలు అయ్యారంటూ ఎద్దేవా చేశారు. పరకామణి కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ హత్యవెనుక భూమన పాత్ర ఉందని... నిజాలు బయటకు రాకూడదనే అతన్ని హత్య చేశారని ఆరోపించారు. అతి త్వరలోనే ఘోరానికి పాల్పడిన దుష్టచతుష్టయం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 'భూమన నువ్వు నైలు నదిలో ఉన్న ముసళ్లను కాదు... జైలు సెల్‌లో దోమలను, సెల్‌లోని గోడలకు ఉన్న బల్లులను లెక్కిస్తువులే సిద్ధంగా ఉండు' అంటూ పట్టాభి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# జమ్మూకశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదుల కదలికలు భారీ సెర్చ్ ఆపరేషన్

**జమ్మూకశ్మీర్:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల సంచారాన్ని గుర్తించిన భద్రతాదళాలు భారీ స్థాయిలో గాలింపు చర్యలు చేపడుతు న్నాయి. ఉధమ్‌పూర్ జిల్లా బసంత్‌గఢ్ ప్రాంతంలోని ఛింగ్లా–బలోతా గ్రామానికి ముగ్గురు ఉగ్రవాదులు వచ్చి వెళ్లినట్టు అధికారులకు తెలియడంతో భారీ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభి ంచారు రాత్రి వేళ ఓ గ్రామస్థుడి ఇంటి తలుపు తట్టిన ముగ్గురు అనుమానాస్పద వ్యక్తులు ఆహారం కావాలని అడిగారు. వారి వాలకంపై సందేహం కలగడంతో భయపడ్డ ఇంటి ఓనర్ అక్కడి నుంచి పారిపోయారు. ఆ తరువాత భద్రతా దళాలకు సమా చారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఆర్మీ, సీఆర్‌ఎ ఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు ఆ ప్రాంతంలో ఆంక్షలు విధించి భారీ స్థాయిలో గాలింపు చర్యలు ప్రారంభించారు. వాస్తవానికి ఉగ్రవాదుల కదలికలపై భద్రతా దళాలకు అంతకుముందే సమాచారం అందడంతో అప్రమత్తమైయ్యారు. ఇక రాత్రి వేళ



జరిగిన ఘటనతో ఉగ్రవాదులు ఉన్నారన్న విషయం రూఢీ అయ్యింది. దీంతో పెద్ద ఎత్తున గాలింపు చర్యలకు దిగారు. భారత్‌లోకి చొరబడే ఉగ్రవా దులు బసంత్‌గఢ్ ప్రాంతం మీదుగా వస్తుంటా రని భద్రతా దళాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో పర్వతాలు, దట్టమైన అడవుల మాటున భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తుంటారు. కథువా సెక్టర్‌లో అంతర్జాతీయ సరిహద్దును దాటి బసంత్‌గఢ్, దోడా, కిష్ట్వార్ జిల్లాల మీదుగా కశ్మీర్ లోయలోకి ప్రవేశిస్తారు. ఉగ్రవాదులకు ఇది ప్రధాన మార్గంగా మారడంతో ఇక్కడ ఇప్పటికే అనేక ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఇక తాజా ఘటనలో ఉగ్రవాదులు అడవిలో దాక్కుని ఉంటారని అనుమానిస్తున్నభద్రతాహైఅలర్ట్‌లో ఉన్నాయి.

# శాటిలైట్ల సమాచారానికి ఏఐ- ప్రకృతి వైపరీత్యాలపైనా భవిష్య వాణి

**న్యూ ఢిల్లీ :** ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు సంభవిస్తాయి? ఎక్కడ సంభవిస్తాయి అనేది ముందస్తుగా గుర్తించేందుకు శాటిలైట్లు అందించే సమాచారాన్ని ఉపయోగించొచ్చని ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ తెలిపారు. చాలా ఏళ్లుగా ఏఐ టెక్నాలజీని ఇస్రో వినియోగిస్తోందని, ఇందుకోసం ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. ఇస్రో తన ప్రత్యేక టీమ్స్ ద్వారా వివిధ అవసరాల కోసం ఏఐ మోడల్స్, ల్యాంగ్వేజ్ మోడల్స్, డాటా డ్రివెన్ మోడల్స్, ఏజెంటిక్ మోడల్స్‌ను అభివృద్ధి చేయించిందని వెల్లడించారు. శాటిలైట్లు పంపే విలువైన సమాచారాన్ని వీటితో విశ్లేషణ చేయిస్తే ప్రకృతి వైపరీత్యాలను ముందస్తుగా అంచనా వేయొచ్చన్నారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఏబీవీపీ 71వ జాతీయ సదస్సులో ఎస్.సోమనాథ్ ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన ఈటీవీ భారత్?తో ప్రత్యేకంగా మాట్లాడుతూ కీలక వివరాలను వెల్లడించారుప్రకృతి వైపరీత్యాలపైనా భవిష్య వాణి 'శాటిలైట్లు నిత్యం భూమిపై, విశ్వంపై ఓ కన్నేసి ఉంచుతాయి. ఈ పర్యవేక్షణ ద్వారా సేకరించిన సమాచారాన్ని అవి కమాండ్ కంట్రోల్ సెంటర్లకు పంపుతుంటాయి. దీన్ని చాలా రంగాల్లో వినియోగిస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు అంచనాలకు వచ్చేందుకూ ఈ విలువైన సమాచారం దోహదపడుతుంది. ఉదాహరణకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఏటా చాలాచోట్ల, చాలాసార్లు కొండచరియలు విరిగి పడుతుంటాయి. ఇస్రో ప్రయోగించిన



శాటిలైట్లు సేకరించి పంపే సమాచారాన్ని ఏఐ మోడల్స్‌తో విశ్లేషణ చేయించి, ప్రకృతి వైపరీత్యాలపై ముందుగా అలర్ట్‌లను పొందొచ్చు. ఇందుకోసం ఇప్పటికే ఇస్రో ఒక మ్యాప్‌ను తయారు చేసింది. కొండచరియలు విరిగి పడే అవకాశాలున్న సున్నిత ప్రదేశాలు ఆ మ్యాప్‌లో ఉన్నాయి. ఆయా ప్రదేశాల్లో కొండచరి యలు విరిగిపడొచ్చని ఏఐ మోడల్స్ గుర్తించిన వెంటనే రాష్ట్ర వాతావరణ విభాగాలకు అలర్ట్‌లు జారీ అవుతాయి. ఈ అలర్ట్‌ల సమాచారంపై పూర్తి ధ్రువీకరణ కోసం తాజా వర్షపాత సమాచారం, గ్రౌండ్ రిపోర్ట్, వర్షపాత నమూనాలను పరిశీలించి అన్వయం చేసుకోవాలి. ఇందుకోసం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి చాలా ప్రాజెక్టులను ఇస్రో అమలు చేస్తోందిట అని ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ తెలిపారు.టెక్టోనిక్ ప్లేట్ల నుంచి భూగర్భ జలాల దాకా అన్నింటి చిట్టా'శాటిలైట్లు సేకరించే జియో స్పేషియల్ డాటాలోనే ఆప్టికల్ డాటా, రాడార్ డాటా, థర్మల్ డాటా ఒక భాగంగా ఉంటాయి. ఇటీవలే ఎన్ఐఎస్ఏఆర్ శాటిలైట్‌ను ఇస్రో ప్రయోగించింది. అదొక డ్యూయల్ బ్యాండ్ రాడార్ శాటిలైట్. ఇది ప్రతి 12 రోజులకోసారి భూమికి చెందిన ఒక డీటెయిల్డ్ ఫొటోను తీసి పంపుతుంది. ఇందులో చాలా సవివర సమాచారం దాగి ఉంటుంది. భూమి లోపలి టెక్టోనిక్ ప్లేట్ల కదలికలు ఎలా ఉన్నాయి? భూగర్భ జలాల ఒత్తిడి ఎక్కడెక్కడ ఎంతమేర ఉంది? ఏయే చోట్ల వాతావరణ మార్పులు ఎలా జరుగుతున్నాయి? అనే ముఖ్య సమాచారాన్ని ఈ ఫొటో ద్వారా మనం గుర్తించొచ్చు. ఏఐ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ టూల్స్‌తో ఈ ఫొటోను అధ్యయనం చేయడం చాలా ఈజీ. ఆ ఫొటోలో దాగిన అన్ని రకాల సమాచారాన్ని సేకరించి, వర్గీకరించి అందించే కెపాసిటీ ఏఐ టెక్నాలజీకి ఉంది. శాటిలైట్లు అందించే ఈ సమాచారాన్ని సమర్థంగా వినియోగిస్తే, ప్రకృతి వైపరీత్యాలు, పర్యా ఓవరణ మార్పులను ఎదుర్కొనేందుకు మనం ముందస్తుగా సమాయత్తం కావచ్చు. ఆస్తి, ప్రాణ నష్టాన్ని వీలైనంత మేరకు తగ్గించేలా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టొచ్చు. చివరకు వ్యవసాయ రంగానికి కూడా ఈ సమాచారం దోహదపడుతుంది. శాటిలైట్లు ఇచ్చే సమాచారం ప్రకారం పంటలసాగు ట్రెండ్‌ను మార్చుకోవాలి. కాలానుగుణంగా వేసే పంటల్లో మార్పులు చేసుకోవాలి'ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ వివరించారు.

# మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

**కర్ణాటక:** సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ కీలక పరిణామం జరిగింది. పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్?లో పాల్గొన్న సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్య మంత్రి డీకే శివకుమార్ నాయకత్వ మార్పునకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పు అంశంపై పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తామిద్దరం గౌరవిస్తామని ప్రకటించారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని పేర్కొన్నా రు. ఈ మేరకు సంయుక్త మీడియా సమావేశంలో వ్యాఖ్యాని ంచారు.'మా ఇద్దరి మధ్య విభేదాలు లేవు'డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తన మధ్య ఎటువంటి విభేదాలు లేవని కర్ణాటక ముఖ్యమంత్రి సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా తమ ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు ఉండవని తెలిపారు. 2028లో జరగబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో



కాంగ్రెస్?ను మరోసారి అధికారంలోకి తేవడం గురించి ఇద్దరం చర్చించుకున్నామని పేర్కొన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా మాట్లాడుకున్నామని అన్నారు. డీకే శివకుమార్?తో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు."అల్పాహారం బాగుంది. ఇక్కడ మేము ఏమీ మాట్లాడుకోలేదు. డీకేఎస్ ఈరోజు మా ఇంటికి వచ్చారు. నన్ను తన ఇంటికి ఆహ్వానించారు. డీకే శివకుమార్, నా ప్రధాన అజెండా 2028 అసెంబ్లీ ఎన్నికలే. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ముఖ్యమైనవి. వాటి గురించి చర్చించాం. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తిరిగి తీసుకురావడం గురించి కూడా చర్చలు జరిపాం. ఇద్దరం కలిసి పనిచేస్తాం. డీకే శివకుమార్, నా మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు, ఇకముందూ ఉండబోవు.'

# కస్టడీ మరణాలు వ్యవస్థకే మచ్చ

**న్యూఢిల్లీ:** పోలీస్ కస్టడీలో జరిగే హింస, మరణాలపై సర్వోన్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యవహారం మొత్తం వ్యవస్థకే మాయని మచ్చ అని, దీనిని దేశం సహించలేదని వ్యాఖ్యానించింది. పోలీస్ స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది.ఈ సందర్భంగా రాజస్థాన్‌లో గత ఎనిమిది నెలల్లో పోలీస్ కస్టడీలో 11 మరణాలు నమోదయ్యాయని తెలిపింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, కస్టడీ మరణాలను ఎవరూ సమర్థించరని, సమర్థించే పరిస్థితి కూడా లేదని చెప్పారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూకస్టడీ మరణాలపై కేంద్రం ఎందుకు అఫిడవిట్ దాఖలు చేయలేదని ప్రశ్నించింది. "ఈ కోర్టును ఎందుకు తేలికగా తీసుకుంటున్నారు?" అని జస్టిస్ విక్రమ్ నాథ్ నిలదీశారు.దీనికి తుషార్ మెహతా సమాధానమిస్తూ, కోర్టును తేలికగా తీసుకునే ప్రశ్నే రాదని, మూడు వారాల్లో కేంద్రం కంప్లయెన్స్ అఫిడవిట్ దాఖలు చేస్తుందని హామీ ఇచ్చారు.విచారణలో ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ



అమెరికాలో పోలీస్ స్టేషన్లు, జైళ్లలో జరిగే వ్యవహారాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. దీనికి స్పందిస్తూ సొలిసిటర్ జనరల్ మెహతా, అమెరికాలో రిసార్ట్ స్థాయి సౌకర్యాలు కలిగిన ప్రైవేట్ జైళ్లు కూడా ఉన్నాయని తెలిపారు.2018లోనే పోలీస్ స్టేషన్లలో మానవ హక్కుల ఉల్లంఘనలను నిరోధించేందుకు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా (2020 ఉత్తర్వులు) అమలుపై దాఖలైన సుమోటో కేసులో అమికస్ క్యూరీగా సహకరిస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు విన్న తరువాత, సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ సహా అన్ని దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.కస్టడీ హింస, మరణాలపై సుమోటో రిట్ పిటిషన్ విషయంలో 11 రాష్ట్రాలు మాత్రమే అఫిడవిట్‌లు దాఖలు చేశాయని, మిగతా రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా స్పందించలేదని ధర్మాసనం పేర్కొంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం కూడా ఉందని స్పష్టం చేసింది.అఫిడవిట్‌లను దాఖలు చేయడానికి మరికొంత సమయం ఇస్తూ విచారణను డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఆ గడువులోగా అఫిడవిట్‌లు దాఖలు చేయని పక్షంలో, ఆయా రాష్ట్రాల హోంశాఖ ప్రధాన కార్యదర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# భారత్‌కు పుతిన్ ప్రధాని మోదీతో ఆ డీల్‌పై కీలక చర్చలు

**రష్యా :** రష్యాఅధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం డిసెంబర్ 4 నుండి 5 వరకు భారత్‌ను సందర్శించ నున్నారు. ఈ పర్యటనలో ఆయన 23వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సంబంధా లలో పురోగతిని సమీక్షించనున్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ పర్యటనను ధృవీకరించింది." ఈ పర్యటన ఇరు దేశాల నాయకత్వానికి ప్రత్యేకం. విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అలాగే ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది"అని తెలిపింది.రక్షణ సహకారం 400 క్షిపణి వ్యవస్థలుఈ శిఖరాగ్ర సమావేశంలో రక్షణ అంశాలు అజెండాలో ప్రముఖంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ సమయంలో -400 వ్యవస్థ చాలా బాగా పనిచేశాయని రుజువు కావడంతో, భారత్ రష్యా నుంచి మరిన్ని -400 వ్యవస్థలను కొనుగోలు చేయాలని చూస్తోంది. అయితే -400 క్షిపణి వ్యవస్థల డెలివరీలో ఆలస్యం జరుగుతోంది. ఈ జాప్యానికి గల కారణాలను, మిగిలిన



డెలివరీలు ఎప్పుడు పూర్తవుతాయో రష్యాను అడుగుతామని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కనీసం రెండు స్క్వాడ్రన్ల అత్యాధునిక -57 యుద్ధ విమానాలను కొనుగోలు చేసే విషయం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే , సుఖోయ్ అప్‌గ్రేడేషన్ వంటి ఇతర ప్రధాన కార్యక్రమాలలో జాప్యాలను కూడా చర్చించి, వాటిని వేగవంతం చేయడానికి కృషి చేస్తామని సింగ్ తెలిపారు.చమురు ఉక్రెయిన్ వివాదం పుతిన్ పర్యటనలో అంతర్జాతీయ అంశాలు కూడా కీలకంకానున్నాయి. అమెరికా ఆంక్షల తర్వాత భారత్ చమురు కొనుగో ళ్లను తగ్గించింది. అందుకే భారత్‌కు ముడి చమురు కొనడానికి రష్యా మరిన్ని డిస్కౌంట్‌లు ఇచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్ వివాదం త్వరగా ముగియాలని, శాశ్వత శాంతి నెలకొనాలని ప్రధాని మోదీ పదేపదే కోరుతున్నారు. ఈ యుద్ధాన్ని ఆపే శాంతి మార్గం గురించి కూడా మోదీ, పుతిన్ చర్చిస్తారు. ఇటీవల విదేశాంగ మంత్రి జైశంకర్ ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆంద్రీ సిబిహాతో చర్చించి, వివాదాన్ని త్వరగా ముగించడానికి, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘా టించారు. ఈ అంశంపై పుతిన్, మోదీ మధ్య చర్చల్లో కీలక స్థానం లభించే అవకాశం ఉంది.రష్యా ఎప్పుడూ భారతదేశానికి ఒక నమ్మకమైన స్నేహితుడిగా ఉంది. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పుతిన్‌కు విందు ఇవ్వనున్నారు. పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 2021లో భారతదేశంలో పర్యటించారు.

# ఈడీ ఛార్జిషీటుపై నిర్ణయాన్ని డిసెంబర్ 16కు వాయిదా వేసిన కోర్టు



**న్యూఢిల్లీ:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ () దాఖలు చేసిన ఛార్జిషీటును విచారణకు స్వీకరించే విషయంలో నిర్ణయాన్ని రౌస్ అవెన్యూ కోర్టు డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, తదితరులను ఈ కేసులో నిందితులుగా ఈడీ చేర్చిందిబీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి 2012లో చేసిన ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రచురణకర్త అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన రూ.2,000 కోట్లకు పైగా ఆస్తులను రూ.50 లక్షల నామమాత్రపు చెల్లింపుతో కాంగ్రెస్ నేతలు అక్రమంగా చేజిక్కుంచుకున్నారని ఈడీ ప్రధాన ఆరోపణగా ఉంది. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా కుట్ర జరిగిందని, ఈ సంస్థలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి చెరో 38 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ చెబుతోంది.సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, శామ్ పిట్రోడా, సుమన్ దూబే, దివంగత మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెంట్, యంగ్ ఇండియన్ అండ్ డొటెక్స్ మర్చంటైజ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిందితులుగా చేర్చారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 16న కోర్టు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

# పోలీసులపై పెట్రోల్ చల్లి నిప్పంటించిన నిరసనకారులు



**చండీగఢ్:** నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. చేతిలోని బాటిల్స్‌లో ఉన్న పెట్రోల్ పోలీసులపై చల్లారు. ఒక పోలీస్ అధికారికి నిప్పంటించారు. దీంతో ఆయనకు కాలిన గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ నిరసనకారులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం స్థానిక కాంట్రాక్ట్ రోడ్‌వేస్ ఉద్యోగులు తమ డిమాండ్ల కోసం నిరసనకు దిగారు. కొందరు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు. వారి చేతుల్లో పెట్రోల్ ఉన్న బాటిల్స్ ఉన్నాయి.కాగా, నిరసనకారులను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో నిరసనకారులు తమ చేతుల్లో ఉన్న బాటిల్స్‌లోని పెట్రోల్‌ను కొందరు పోలీసులపై చల్లారు. పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) ఇన్‌స్పెక్టర్ జస్వీర్ సింగ్ యూనిఫార్మ్‌పై పెట్రోల్ పడటంతో ఎవరో నిప్పంటించారు. దీంతో ఆయన డ్రెస్‌కు మంటలు అంటుకున్నాయి.మరోవైపు అక్కడున్న పోలీసులు వెంటనే స్పందించారు. పోలీస్ అధికారి జస్వీర్ సింగ్ యూనిఫార్మ్‌కు అంటుకున్న మంటలను ఆర్పివేశారు. కాలిన గాయాలైన ఆయనను హాస్పిటల్‌కు తరలించారు. కాంట్రాక్ట్ రోడ్‌వేస్ ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పది మంది నిరసనకారులపై హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బంగ్లాదేశ్‌లో భారీ అగ్నిప్రమాదం స్లమ్‌లో కాలిబూడిదైన 1500 ఇళ్లు

**ఢాకా :** బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని అతిపెద్ద స్లమ్ కోరలిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 1,500కు పైగా ఇళ్లు కాలిపోయాయి. వేలాది మంది నిరాశ్రయు లయా ్యరు. మహిళలు, గర్భిణులు, పిల్లలు రాత్రంతా చలిలోనే గడిపారు. వంట గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల ఈ అగ్నిప్రమాదం జరిగిందని, బుధవారం మధ్యాహ్నానికి మంటలను అదుపులోకి తెచ్చినట్టు



అధికారులు చెప్పారు.పక్కపక్కనే ఇళ్లు ఉండటంతో మంటలు వేగంగా ఒక ఇంటి నుంచి మరోదానికి వ్యాపించాయని తెలిపారు. 160 ఎకరాలలో విస్తరించి ఉన్న కోరలిలో 80 వేల మంది నివసిస్తున్నారు. క్షణాల్లోనే ఇల్లు, ఇంటిలోని సామాన్లు బుగ్గి అయిపోయాయని, కేవలం కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని బాధితులు వాపోయారు. కాగా, బాధితులను ఆశ్రయ కేంద్రాలకు తరలించామని, గాయపడ్డ వారికి దవాఖానలలో చికిత్స అందజేశామని, ప్రమాదంలోంచి బయటపడిన ఒక గర్భిణి గురువారం ఉదయం ఒక బిడ్డను ప్రసవించిందని అధికారులు తెలిపారు.

# బ్రిటన్ కొత్త నిబంధనలతో భారతీయులకు కష్టాలు

**లండన్:** పాకిస్థానీ మూలాలుగల బ్రిటిష్ హోం సెక్రటరీ షబానా మహమూద్ వలసదారుల కోసం చేసిన ప్రతిపాదనలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ ప్రతిపాదనలకు పార్లమెంటు ఆమోదం కచ్చితంగా లభించవచ్చు. అవి చట్టంగా అమలైతే, ఏటా వేలాది భారతీయ వలసదారులపై ప్రభావం పడుతుంది. ఆమె చేసిన ప్రతిపాదనల ప్రకారం, శరణార్థులకు తాత్కాలిక హోదాను కేవలం రెండున్నరేళ్లు మాత్రమే ఇవ్వాలి. ఆ తర్వాత వారి స్వదేశాల్లో పరిస్థితులు మెరుగుపడితే, వారిని తిరిగి ఆయా దేశాలకు పంపించేయాలి.శాశ్వతంగా బ్రిటన్‌లో స్థిరపడాలంటే 20 ఏళ్ల తర్వాతే వారి దరఖాస్తులను పరిశీలించాలి. బ్రిటన్‌లో ఆశ్రయం కోరుతున్నవారిలో భారతీయులు ఆరో స్థానంలో ఉన్నారు. 2024 జూలై నుంచి 2025 జూన్ వరకు 5,475 మంది ఆశ్రయం క్లెయిమ్ చేశారు. వీరిలో కేవలం 20 మందికి మాత్రమే ఆశ్రయం లభించింది, 2,691 మందికి ఆశ్రయాన్ని తిరస్కరించారు. మిగిలినవారంతా ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. 5,475 మంది భారతీయుల్లో 346 మంది చట్టవిరుద్ధంగా చిన్న పడవల్లో బ్రిటన్‌కు వెళ్లారు. మిగిలిన వారిలో చాలా మంది స్టూడెంట్ వీసాల వంటి చట్టబద్ధ మార్గాల్లో వెళ్లారు. ఆ తర్వాత తమ వీసా గడువు ముగిసిన తర్వాత ఆశ్రయం కోరారు. ఇటువంటి వారిని బ్రిటన్ నుంచి పంపించడం ప్రారంభిస్తామని మహమూద్ చెప్పారు.

# రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష !

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ధి పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది.




కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహాని కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానించేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ద జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్పూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వా మ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకుల ను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను

---

# అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్దాల ప్రచారం

**భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు**

**గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి**

**న్యూఢిల్లీ,నవంబర్29:** తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ÷సైల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నా యాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

# స్మృతి, పలాశ్‌ల వివాహం రద్దంటూ పుకార్లు

**ఒక్క ఎమోజీతో చెక్ పెట్టిన ఇరువురు**

**త్వరలోనే పెళ్లి అంటూ కుటుంబ సభ్యుల వెల్లడి**

**ముంబై,నవంబర్29:** భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన క్రమంలో అనేక పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరి వివాహం మొత్తానికే రద్దయ్యిందన్న వార్తలు ప్రచారం సాగాయి. వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి–పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమిమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరుస్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. 'స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి–పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం. ఈ ప్రకటనతో ఇక పుకార్లకు తెరపడే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు.




---

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

**ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు**

**తిరుమల,నవంబర్29:** గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శు క్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం



ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శు భకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి. ఈ నెల 26 నుంచి 2026 ఫిబ్రవరి 17 వరకు

# ఒకే కుటుంబంలో తీరని విషాదం



**అంతుచిక్కని వ్యాధితో ముగ్గురు బాలల మృతి**

**ఘటనతో అప్రమత్తం అయిన అధికార యంత్రాంగం**

**గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి పర్యవేక్షణ**

**లక్నో,నవంబర్29:** ఉత్తరప్రదేశ్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో వరుసగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వారి మృతికి కారణాలు తెలియరాలేదు. పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) కూడా జ్వరంతో మృతి చెందారు. ముగ్గురు చిన్నారుల మృతి నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వీరి మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పిల్లల మృతికి గల కారణాలు వెలువడతాయన్నారు. ఆరోగ్యశాఖ బృందం ఇప్పటివరకు గ్రామంలో 57 మంది పిల్లలకు మలేరియా, డెంగీ

## హబ్సిగూడలో డెంటల్ డాక్టర్ దగ్గర రూ.14 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్ :నవంబర్ 29,** ఫేస్‌బుక్‌లో మౌనిక పేరుతో మెసేంజర్‌కి రియాక్ట్ అయిన డాక్టర్.. తాను కష్టాల్లో ఉన్నానని ఆదుకోవాలని రిక్వెస్ట్ పెట్టిన మౌనిక..

మాయమాటలతో డాక్టర్ నుంచి రూ.14 కోట్లు కొట్టేసిన మౌనిక.. క్రిప్టో కరెన్సీ పేరుతో ట్రేడింగ్ అకౌంట్ ఓపన్ చేయించి.. లావాదేవీలు నిర్వహించి లాభాలు చూపెట్టిన మౌనిక..డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ చెల్లించాలని మోసం

## చలికాలంలో నీరు తాగకుంటే బ్రెయిన్ స్ట్రోక్



**నవంబర్ 29:**చలికాలంలో దాహం వేయదని చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. ఇదే పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చ రిస్తున్నారు.చల్లటి గాలితో రక్తనాళాలు కుంచి ంచుకోవడం,నీరు తక్కువగా తాగడం వల్ల శరీరం డీహైడ్రేషన్ అవుతుంది.ఈ రెండు కలిసి రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచి బ్రెయిన్ స్ట్రోక్ కు (పక్షవాతం) దారితీస్తాయి. కాబట్టి దాహం లేకపోయినా రోజంతా తగినంత నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మను, డైరెక్టర్లు



**పార్వతిపురం మన్యం జిల్లా నంబర్ 29 :**పార్వతీపురం: సీతానగరం మండలం కాశయ్యపేటలో ఇటీవల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా నియమితులైన తేలు కామేశ్వరరావు, డైరెక్టర్లు వెన్నెల గుంపస్వామి, రామారావు లు శనివారం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్వతీపురం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన అధ్యక్షులు, డైరెక్టర్లు కలుసుకొని పూలమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయచంద్ర సహకారంతో తమకు పదవులు వచ్చాయని వాటిని రైతుల కోసం ఉపయోగించి ప్రభుత్వానికి ముఖ్యంగా ఎమ్మెల్యే విజయచంద్రకు మంచి పేరు తీసు కొస్తామని స్పష్టం చేశారు. పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు గా ఎంపికైన నాయకులకు ఎమ్మెల్యే విజయ చంద్ర శుభాకాంక్షలు తెలియజేసి, వారికి పుష్పగుచ్చం, శాలువలతో సత్కరించారు.

రైతులకు మంచి సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికీ సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, తెంటు అప్పలనాయుడు, మరియు టిడిపి నాయకులు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతిపురం మన్యం జిల్లా. నవంబర్ 29.** :. పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో నిరుపే దలకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులతో మాట్లాడుతూ పట్టాలు పొందిన లబ్దిదారులంతా సత్వరమే ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, గృహ లబ్దిదారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆమరణ దీక్షకు పదహారేళ్లు



**తెలంగాణ : నంబర్ 29,** 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నేటికి పదహారేళ్లు పూర్తయ్యాయి. కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుంచి సిద్దిపేట రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షాస్థలానికి బయలుదేరిన కేసీఆర్ ను అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. దీంతో ఆయన జైలులోనే దీక్ష కొనసాగించారు. 2009 డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణకు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఆయన దీక్ష విరమించారు.?

## బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా విదేశీ గంజాయి పట్టివేత



**బెంగళూరు : నవంబర్ 29, :**రూ.200 కోట్ల విలువ చేసే 273 కేజీల గంజాయి సీజ్ చేసిన కస్టమ్స్ అధికారులు. నలుగురు విదేశీయులతో పాటు 32 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిన కస్టమ్స్ బృందం.

# సర్పంచ్ అభ్యర్థి బరిలో రేణికుట్ల రేఖా..


- **గెలుపే లక్ష్యంగా నవంబర్ 30 ప్రజలు, అభిమానులు తో నామినేషన్**



**బెజ్జూర్: నవంబర్29 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం బారేగూడ గ్రామపంచాయతీకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండే విట్టల్ బలపరిచినఅభ్యర్థి రేణికుట్ల రేఖా ను పూర్తిస్థాయి మద్దతుతో స్థానికురాలు,స్థానిక సమస్యల పట్ల చక్కటి అవగాహన కలిగిన వ్యక్తు రాలు, స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల, అభిమానుల ఆనంద సంబరాల మధ్య నవంబర్ 30న నామినేషన్ దాఖలు చేయనున్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నఅభ్యర్థి తనను ప్రజలు ఆశీర్వదిస్తే, తన గెలుపుతో పంచాయతీ లో గల అనేక స్థానిక సమస్యలకై తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానంటూ, వాటిని పరిష్కరించే దిశగా నడుస్తానని, అన్ని వర్గాల ప్రజలకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడుపుతానని, ఇది చెప్పను చేసి చూపెడతానని పట్టుదల కలిగిన అభ్యర్థి ని, ప్రజలు గుర్తిస్తే ఈ బరిలో విజయకేతనం ఎగురవేస్తానని తెలియజేశారు, గతంలో కూడా ఎన్నో ప్రజా సమస్యలను తన భుజాలపై వేసుకొని పరిష్కరించాదని, ప్రజలతో, అధికారులతో ఎంతో మంచి సత్సంబంధాలు కలిగిన అభ్యర్థి సేవా గుణం, మంచి పేరున్న వ్యక్తిగా గుర్తింపు అందరికీ తెలిసిన విషయమే, మన బారేగూడ జీపీ లో ఇప్పటి వరకు ఎన్నో ఏళ్లుగా ఇటువంటి ఎన్నికలు జరగలేదని అందువలన ఊహించిన స్థాయిలో బారేగూడ పంచాయతీ పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులకు నోచుకోలేదని, జరగబోతున్న ఈ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాకరమైనవని, ప్రజలపై నమ్మకంతో విశ్వాసంతో వారికి మంచి చేయాలనే ఆలోచనతో సర్పంచ్ అభ్యర్థిగా రంగంలో దిగుతున్నఅభ్యర్థి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాడని, ప్రజల కోసం పనిచేస్తానని, ప్రజా సమస్యలకై పోరాడుతాడని, వారి నమ్మకాన్ని నిలబడతాడంటూ. ప్రజలలో ఇంతటి అనూహ్యస్పందన కలిగిన వారికి గెలుపు ఎప్పుడు వెన్నంటే ఉంటుంది అంటూ పలువురు అభిప్రాయపడ్డారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గుగులోత్ కిషోర్ నాయక్

- **భారీ ర్యాలీతో నామినేషన్ కు బయలుదేరిన యువ కిశోరం**








**బూర్గంపహాడ్ :నవంబర్ 29, :**భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన గుగులోత్ కిషోర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు అనుబంధ సంస్థల ఉమ్మడి అభ్యర్థిగా గ్రామ పెద్దలతో అభిమానులతో గిరిజన సంప్రదాయ నృత్యాలతో అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా భారీ ర్యాలీగా సారపాక పంచాయతీ కార్యాలయానికి వెళ్లి శనివారం నాడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. సర్పంచ్ అభ్యర్థి గా బరిలోకి దిగిన గుగులోత్ కిషోర్ నాయక్.ఇంతటి భారీ జనసంద్రంతో గెలుపే లక్ష్యంగా బయలుదేరిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పై గ్రామంలో సర్వత్రా ఉత్కంఠ చర్చ జరుగుతోంది అంటున్న కొందరు స్థానిక రాజకీయ విశ్లేషకులు. కాంగ్రెస్ అభ్యర్థిగా గుగులోత్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ... పంచాయతీ సర్పంచ్ గా సారపాక ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అతి తక్కువ సమయంలోనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన శక్తివంచన లేకుండా పేద ప్రజల పక్షాన నిలబడి వారికి కావలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టారని, గత ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా పట్టించుకోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలో వారికి కావలసిన అన్ని మౌలిక వసతుల సదుపాయాలను సమకూరుస్తూ వారిని కూడా అభివృద్ధి పదంలో నడుపుతున్న ఘనత మన ఎమ్మెల్యేకే దక్కుతుందని అన్నారు.అదేవిధంగా మన పంచాయతీలో గత 11 సంవత్సరాలుగా ఇటువంటి స్థానిక ఎన్నికలు జరగలేదని కాబట్టి చాలా వరకు పనులు పూర్తిస్థాయిలో తుది దశకు చేరలేదని, ప్రజలు నన్ను గెలిపించిన వెంటనే అభివృద్ధి బాటలో నిలిచిపోయిన పనులన్నీ తప్పక పూర్తి చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ.. ఐటిసి నుంచి వచ్చే సి ఎస్ ఆర్ నిధులు ప్రజల అవసరాల నిమిత్తం ఖర్చు పెడుతూ యువతకు క్రీడా ప్రాంగణం, సారపాక ప్రజల ఆరోగ్య సమస్యలకు ముఖ్యముగా కావలసిన ఈఎస్ఐ హాస్పిటల్, ఇంటి నంబర్లు వాటి పన్నులు, ఇంటింటికి మంచి నీటి సౌకర్యం (మిషన్ భగీరథ), విద్యార్థులకు, యువతకు మేధాశక్తి పెరుగుదలకు వారి బంగారు భవిష్యత్తు కొరకు ఒక ప్రత్యేక గ్రంథాలయం, అదేవిధంగా స్మశాన వాటిక తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని సారపాక ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పెద్దలు, గ్రామ పెద్దలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ డి ఓం ప్రకాష్ కి ఘనంగా సన్మానం



**నారాయణఖేడ్ : నవంబర్ 29, :** నారాయణఖేడ్ పట్టణం శ్రీరామ మందిరం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ఓం ప్రకాష్ కి అయ్యప్ప స్వాములు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి మాట్లాడుతూ.. ఓం ప్రకాష్ స్వామి అంటేనే ఎల్లప్పుడు సేవలలో ముందుండే స్వామి అనునిత్యం ప్రజల కోసం ఆలోచించే మంచి వ్యక్తిత్వం గల స్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి శివానంద్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, మల్లు పటేల్ గురుస్వామి, పాండు గురు స్వామి, అర్థం రమేష్ గురుస్వామి, మోహన్ లాల్ గురు స్వామి, ప్రశాంత్ లాల్ గురు స్వామి, దత్తు గురుస్వామి, చెన్ను పటేల్ స్వామి,రవి స్వామి, నగేష్ స్వామి,ప్రకాష్ ఆచార్య స్వామి, సురేష్ స్వామి, మదన్ స్వామి, నవీన్ స్వామి,శ్రీరామ మందర్ అయ్యప్ప సేవ సమితి స్వాములు అందరూ స్వాములు పాల్గొన్నారు.

## మీ సేవ కోసం మీ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌గా పోటిచేస్తా హన్మంత్ రావ్ పాటిల్..



**నారాయణఖేడ్ : నవంబర్ 29, :**తెలంగాణా యువ నాయకుడు బి సి ముద్దు బిడ్డ హన్మంత్ రావు మన గ్రామం కోసం సర్పంచుగా నామినషన్ వేస్తునాడు. రాజకియగా పట్టుఉండి అనుబవంతో గ్రామం అభివృది కోసం అన్ని విదాలుగా తోడుపడుతూ ఉంటా ... నిజాయితిగా ఓటే వేసి గెలుపు కోసం యువతరం ,పెద్ద వాళ్ళు , ఆలోచనతో మీ ఓటును వృదాచేయకుండా నాకు ఓటు వేసి గెలిపిస్తారని కోరుకొంటున్న.గ్రామ యువత నా తోటి మిత్రులు, బంధువులు కార్య,కర్తలకు ,నాయకులకు ప్రతి ఒకరు కూడా అలోచించి నాకు ఓటు వేస్తారని కోరుకొంటున్న. మీ తో పుట్టి , మీ అందరితో పెరిగిన వన్ని , నాగు రించి అందరికి తెలిసిందే.మీ చేతుల నుండి గెలవాలని మీ అందరిలో నేను ఉండాలని కోరుకోతున్న. మరోసారి ఆలోచించడి ...మీ ఓటు – మీ కుటుంబ సభ్యులు ఓటు వేసి గాలిపిస్తారని కోరుకుంటున్న..

## మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమము...



**మంచిర్యాల : నవంబరు 29**


తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు నవంబర్ 29 దీక్షా దివస్" కార్యక్రమం మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు , బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, నవంబర్ 29 :**వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు పనులు జరగాలంటే మున్సిపల్ ఆఫీసు,తహసిల్దార్ కార్యాలయం ,మున్సిపల్ ఆఫీసు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగకుండా... వాలంటరీ వ్యవస్థ ద్వారా త్వరగా పనులు జరిగేవని, దేశవ్యాప్తంగా అందరి మన్ననలు పొందిన వ్యవస్థ ను సమూలంగా మార్చేందుకు,లేదా ఎత్తివేయ దానికి ఒక కమిటీని వేసినట్టు,సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ వ్యవస్థ ను లేకుండా చెయ్యడం తో పని భారం పెరిగిందని,కొత్త ఉద్యోగులను భర్తీ చెయ్యాలని,కొత్త కంప్యూటర్లు మంజూరు సాఫ్ట్వేర్ అప్డేట్ చెయ్యాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక .రాజన్నదొర కోరారు.

## వడ్డాది వారి కోనేరు వద్ద చెత్త తొలగింపు





**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, నవంబర్ 29 :**అవుట్ డోర్ విధుల లో భాగంగాకమిషనర్ టి.టి. రత్న కుమార్ ఆదేశాల మేరకుసాలూరు పురపాల సంఘ పరిధిలో ఉన్న మా వీధి-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించి 7,26 వార్డుల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ లావేటి బాలకృష్ణ పర్యవేక్షణలో డబ్బి వీధి ఏరియాలో ఉన్న వడ్డాది వారీ కోనేరులో కార్తీక్ మాసం లో ఆ చుట్టుపక్క ఏరియాలో మహిళలు అరటి దివ్వెలతో దీపారాధన చేసి కోనేరు లో విడిచి పెట్టడం, కోనేరు ఒడ్డు మీద పూజా కార్యక్రమం నిర్వహించగా ఈ మధ్యకాలంలో పూజ సామాగ్రితో కోనేరు లో చెత్త ఏర్పడడం వల్ల ప్రత్యేక పారిశుద్ధ్య పని వారితో కోనేరును శుభ్రం చేయడం జరిగింది. టౌన్ ఎంట్రెన్స్ బ్రిడ్జి ముందు నుంచి రోడ్డు ఇరు ప్రక్కల పెరిగిన మొక్కలను తొలగించడం జరిగింది.

## అథ్లెటిక్స్ కిడ్స్ కప్ పోటీల్లో శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ





**ఎల్బీనగర్ నవంబర్ 29 :**యూబీఎస్ అథ్లెటిక్స్ కిడ్స్ కప్ రీజినల్స్ ఫైనల్ పోటీల్లో అల్మాస్ గూడ శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో తమ స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని సంస్కృతి టాప్-10, 5వ తరగతి విద్యార్థిని పూజిత టాప్-8, 3వ తరగతి విద్యార్థిని సాత్విక టాప్-5, 2వ తరగతి విద్యార్థి అద్వై రామ్ సూర్య టాప్-4 లో నిలిచినట్లు స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజనాశ్రీ, వైస్ ప్రిన్సిపల్ నరేష్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వల్లే ఈ విజయాలను సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు.

# ఛలో సమాచారభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, బాపూరావు**





**కరీంనగర్:**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తలపెట్టిన చలో సమాచార భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ సత్తయ్య కుడుతాడి బాపూరావులు కోరారు. శనివారం కరీంనగర్ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయన్నారు. కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న,మధ్యతరహా పత్రికలను ఆదుకోవాలని,చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్నారు. అడ్వర్టయిజ్మెంట్ ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కపిల్ కుటీర్ ఆధ్వర్యంలో పిల్లల దత్తత కార్యక్రమం పై అవగాహన



**కరీంనగర్** పట్టణం హౌసింగ్ బోర్డ్ లో గల సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో "దత్తత మాసం" సందర్భంగా పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు , దత్తతకు దరఖాస్తు చేసుకున్న వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యాయపర పైన దత్తత, రక్తసంబంధీకులనుండి మాత్రమే పిల్లలను దత్తత తీసుకోవాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి ,డిసిపిఓ పర్వీన్ , సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా వకులా– రాజారెడ్డి. డి సి పి యు , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది శిశుగృహ మేనేజర్ తేజస్వి పూదరి శాంత,జోగు తిరుపతి,రాజు చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , మాడుగుల రమేష్, మాదాసు కవితా దేవి, మునిగంటి మునిగంటి రాజకుమార్ రాజకుమార్ సాదినేని రమేష్, నాయిని స్వప్న సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్ , కృష్ణవేణి, బాల సదన్ సూపరిండెంట్ సంతోషిని , శ్రీలత, లక్ష్మి సరస్వతి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన సామినేని వెంకటకృష్ణ ప్రసాద్





. **ఎన్టీఆర్ జిల్లా :** వత్సవాయి మండలం, భీమవరం గ్రామానికి చెందిన నాయకులు గుండం రంగారెడ్డి తండ్రి ఇటీవల మరణించారన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహంకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు అదేవిధంగా, జగ్గయ్యపేట పట్టణంకు చెందిన నాయకులు, పెనుగంచిప్రోలు,తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు చిన్ని దుర్గారావు ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహంకు వెళ్లి పరామర్శించిన జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు .బిఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుమృతి నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు..



**కుందుర్పి నవంబర్ 29 :** కుందుర్పి మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరిజన వన్నూరప్ప ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి దహన సంస్కారల నిమిత్తం ఐదువేలు 5000,రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు ఈ కార్యక్రమంలో భాగం గా మండల కన్వీనర్ హనుమంతరాయుడు,ఎంపీపీ కమల నాగరాజు, గ్రామ సర్పంచ్ మారు తీశ్వర రామమూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్తి,మాజీ మండల కన్వీనర్ సత్య నారాయణ శాస్త్రి, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకుడు ఎస్.కె సుదర్శన్ రెడ్డి, వార్డు మెంబర్ ఎస్, మంజునాథ, వైబి దుర్గమ్మ, శంకర, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, పైడి పాటి రాము, రవి,పెద్ద ఓబులేసు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ అనుమేష్, మాజీ జేఏసీ కన్వీనర్ ఈ రాము, వైసీపీ నాయకులు ఇర్షాద్, లచ్చన్న, సుబ్రి తదితరులు పాల్గొన్నారు....

# రసాయన ఆయుధాలు జీవ వైవిధ్య వినాశనాలు

**(30 నవంబర్ "రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం" సందర్భంగా)**

మొదటి ప్రపంచ యుద్ధంలో విచక్షణారహితంగా వినియోగించిన రసాయన ఆయుధాల విధ్వంసం కారణంగా లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం జరిగింది. ఇలాంటి రసాయన ఆయుధాల వినియోగాన్ని పలు దేశాలు వ్యతిరేకించడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో అతి పెద్ద ముప్పు తప్పినట్లు అయ్యింది. రసాయన ఆయుధాలు వ్యక్తులను, జీవులను గుర్తించవు. అన్ని జీవజాతులపై రసాయన ఆయుధాల దుష్ప్రభావం పడడం, వాతావరణ కాలుష్యం ఎక్కువ కాలం ప్రభావితం కావడం జరుగుతుంది. 1993లో జరిగిన రసాయన ఆయుధాల సదస్సు జరగడంతో 1997లో ఒక అంగీకారానికి రావడం, మానవాళి మనుగడ కోసం ఏక పక్షంగా రసాయన ఆయుధాల ఉపయోగాన్ని వ్యతిరేకించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు రసాయన ఆయుధాల వాడకాన్ని తగ్గించడం లేదా నిషేధించడం జరగడంతో ప్రస్తుత సంక్షోభాల్లో అపార ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది.

రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం :

రసాయన ఆయుధాల వాడకంతో జరిగిన ప్రాణనష్టంతో పాటు జీవకోటి, పర్యావరణంపై దుష్ప్రభావం జరగడాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 నవంబర్ రోజు "రసాయన ఆయుధ బాధితుల (లేదా మరణించిన వారి) జ్ఞాపకార్థ దినం (డే ఆఫ్ రిమంబ్రెన్స్ ఫర్ ఆల్ ది విక్టిమ్స్ ఆఫ్ కెమికల్ వార్‌ఫేర్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించడం, వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రసాయన ఆయుధాల దుష్ప్రభావాలను గమనించిన ఐరాస కూడా ఈ దినోత్సవాన్ని గుర్తించడం జరిగింది.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

జీవ వ్యవస్థ పై రసాయన ఆయుధాల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని నర్వ్ ఏజెంట్లు, బ్లిస్టర్ ఏజెంట్లు, ఛోకింగ్ ఏజెంట్లు, బ్లడ్ ఏజెంట్లు లాంటివి ఉన్నాయి. అతి ముఖ్యమైన రసాయన ఆయుధాల్లో సరీన్, సోమన్, తబున్, మస్టర్డ్ గ్యాస్, లివిసైట్, నైట్రోజన్ మస్టర్డ్,ఫాస్‌జీన్,క్లోరిన్, హైడ్రోజన్ సైనైడ్, సయనొజెన్ క్లోరైడ్, అడమ్‌సైడ్ లాంటి అనేక రసాయనాలు వస్తాయి.

విచక్షణాజ్ఞానం లేని రసాయన ఆయుధాలు మానవాళి సమూల వినాశనానికి హేతువులుగా మారుతున్న తరుణంలో వాటి వినియోగాన్ని నిషేధించడంతో పాటు పక్కాగా అమలు చేయడం మన కనీస కర్తవ్యం అని తెలుసుకుందాం. సంక్షోభాలకు చోటు లేని ప్రపంచాన్ని నిర్మించడంతో పాటు పలు సంక్షోభాల్లో రసాయన ఆయుధాలను వాడటం నేరమని నియమాలు పెడదాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# కాంగ్రెస్ సర్కార్ బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46 పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన....జీవో ప్రతుల దహనం... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..**





**కరీంనగర్:**బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు . 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు , వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ, తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు,'శక్తి' యాప్ పై అవగాహన..





**రాజంపేట, నవంబర్ 29 :**రాజంపేట మండలం లోని బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రతా అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాజంపేట రూరల్ సి.ఐ.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శక్తి కోఆర్డినేటర్ జమానుల్లా ఖాన్,కల్పనా,రవి, వాసు శక్తి టీమ్ సభ్యులు పాల్గొని విద్యార్థు లకు దిశానిర్దేశం చేశారు.అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌పై, లోన్ యాప్‌ల మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు, మరియు పోక్సో చట్టం గురించి వివరించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసుల సహాయం కోసం 112 లేదా సైబర్ నేరాల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్‌లను ఉపయోగించాలని సూచించారు.కాగా ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యా యురాలు భారతి,ఉపాధ్యాయులు మొలక ఓబులేసు, పుత్త జనార్ధన్,పారా శ్రీరాములు, బి.శేషగిరి, ఎస్వీ రామరాజు,శివప్రసాద్ గౌడ్, యస్. ప్రభాకర్ రావు,చెన్న కేశవులు, విజయ బాస్కర్,అనిల్ కుమార్,యన్.రాజయ్య, అమరావతి, సువర్ణ సుందరి, మధుర వాణి,దార్ల శ్రీనివాసులు ఆచారి లు పాల్గొన్నారు.

# చింతలపూడి మండలం వెంకటాపురం గ్రామంలో సీఐ క్రాంతి కుమార్ ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర నిర్వహించారు






**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెంకటాపురం గ్రామంలోచింతల పూడి ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఎస్ఐ సతీష్ చింతలపూడి మండలం వెంకట పురం గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం ను నిర్వహించి సదరు కార్యక్రమములో గ్రామస్తులకు సైబర్, మత్తు పదార్థాలపై అవగాహన నిర్వహించినారు.ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ జంగారెడ్డి గూడెం ఏ ఎస్ పి సుస్మిత ఐపీఎస్ ఆదేశాల మేరకు, చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యములో ఎస్ఐ సతీష్ చింతలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నిన్న రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన ఇన్స్పెక్టర్ గారు,ఎస్ఐ సతీష్ గారు, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నివారణపై కీలక సూచనలు చేశారు.ప్రధాన అంశాలు యొక్క సూచనలు గ్రామాలలో ప్రజలు ఎటు వంటి గొడవలు లేకుండా గ్రామస్తు లందరూ సామరస్యంగా ప్రజా జీవితాన్ని కొనసాగించాలని ఇన్స్పెక్టర్ గారు కోరారు. చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలోనే వెంటనే పరిష్కరించు కోవాలని, పరిష్కారానికి అనువుగా లేని తీవ్ర మైన విషయాలను పోలీస్ వారి దృష్టికి తీసుకువస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా మాధ్యమాలను ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగి స్తున్నారని, దీన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని హెచ్చరించారు.లోన్లు, ఉద్యోగాలు ఇప్పిస్తామం టూ వచ్చే నకిలీ ప్రకటనలు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి.సైబర్ నేరాలకు గురైన వెంటనే, ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలి. మత్తు పదార్థాల నివారణ (డ్రగ్స్)ప్రజల ఆరోగ్యానికి హానికరమైన మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, లేదా అమ్ముతున్నా, ఆ వివరాలను వెంటనే 1972 నెంబర్ కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల యొక్క ఆరోగ్యానికి హాని చేసే నాటు సారా తయారీ చేసిన అక్రమంగా నిలువ చేసినా, అమ్మకాలు జరిపినా వారి యొక్క వివరాలను డయల్ 112 కు గానీ లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని కోరారు. పల్లె సీమల లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, చింతలపూడి సర్కిల్ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని చింతలపూడి ఇన్స్పెక్టర్ గ తెలియ చేసినారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం' పై అవగాహన సదస్సు




**ఏలూరు జిల్లా :**ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ %డ% టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ఎం.ఈ.ఓ. ఆఫీస్ ఏలూరు నందు జరుగుతున్న టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో "2016 దివ్యాంగుల హక్కుల చట్టం" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు అల్లూరి రవి ప్రకాష్ మరియు వి.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది మాట్లాడాతు "వైకల్య నివారణ కొరకు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వైకల్యం ముందుగా గుర్తించడం, వైకల్యం వచ్చిన తర్వాత దానిని ఏ విదంగా ఎదురుకోవాలి అనే విషయాలను తెలుపుతూ "దగ్గరి రక్త సంబంధీకులతో వివాహం జరపవద్దు అని , అలాగే 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాలు , గర్భధారణ వద్దు అని తెలియచేసారు."2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులు 21 రకాలుగా గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం దివ్యాంగులకు అందించే హక్కులను" వివరించారు. అనంతరం సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక హక్కులను కల్పించిందని, వాటిని తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, డి.డి.ఆర్.సి.కేంద్రం ద్వార క్యాంపు లు నిర్వహించి దివ్యాంగుల గుర్తింపునకు సర్వేలు చేయటం మరియు జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు ఫిజియోథెరపీ , ఆడియోలాజి, సైకలాజి సేవలు ఉచితంగా అందిస్తామని" తెలియచేసారు. మరింత సమాచారం కొరకు 08812 -249297,7386565469 నెంబర్ కి సంప్రదించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ పి. కమలహాసన్,ఎం.వహీదా బేగం మరియు హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ ఆదేశాలతో పోస్ట్ ఆఫీస్ ముందు ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు

- ఫుట్ పాత్ ఆక్రమణల్లో అధికారుల పాత్ర ఎంత
- అధికారం ఉందనే ధీమాతో ఆక్రమణలు
- తరచూ ప్రమాదాలకు నిలయాలు
- ఆక్రమణదారులే మరొకరికి అద్దెకు ఇచ్చి దోపిడీ






**సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఫుట్పాత్ ఆక్రమణలను కల్లూరు ఆర్డీవో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తొలగించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో సత్తుపల్లి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జి.రాజేష్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అక్రమణల గురించి సత్తుపల్లి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంవత్సర కాలంగా మున్సిపల్ అధికారులు ఆక్రమణదారుల ను తొలగించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆర్టిఐ ద్వారా సంబంధిత శాఖల నుండి సమాచారం తీసుకున్న సత్తుపల్లి పోస్టల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బందితో కలిసి శనివారం నాడు కల్లూరు ఆర్డీఓ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ను స్వయంగా కలుసుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఫుట్ పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఫుట్ పాత్ లు ఆక్రమించుకుని వ్యాపారం చేసుకునే కొందరిని తొలగించి మరి కొందరి పట్ల మెతక వైఖరి చూపడం ఏమిటి అని సత్తుపల్లి పట్టణంలో తొలగించబడిన చిరువ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆక్రమణదారుల్లో కొందరు పట్టణానికి చెందిన విలేకరులు కూడా ఉన్నారు అని చర్చించుకుంటు న్నారు.పంచాయతీ, గ్రామపంచాయతీ, నగర పంచాయతీ స్థాయి నుండి నేడు మున్సిపాలిటీగా కొనసాగుతున్న సత్తుపల్లి పట్టణంలో ఫుట్పాత్ ల ఆక్రమణల పరంపర కొనసాగుతూనే ఉంది. ఉదాహరణకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఇరువైపులా ఆర్టీసీ కాంప్లెక్స్ లను నిర్మించి టెండర్ ప్రాతిపదికన అద్దెల కు ఇవ్వడం జరిగింది. దానిని వారే మళ్లీ రెన్యువల్ చేయించుకుని కొనసాగుతున్నారు. అందులో తప్పిదం ఏమీ లేదు. కానీ అద్దెల కు తీసుకున్న వ్యాపారస్తులు ఒక అడుగు ముందుకు వేసి ఫుట్పాత్ లపై ఆయా చిరు వ్యాపారస్తులకు నెలకు ఇంత అని ఒప్పందం కుదుర్చుకుని దుకాణదారులు చెల్లించే నెలసరి అద్దె ఫుట్పాత్ వ్యాపారస్తుల నుంచి వస్తున్న అద్దెల నుంచే కావడం గమనార్హం. పంచాయతీ గా ఉన్న సత్తుపల్లిలో దివంగత సర్పంచ్ కోటగిరి మురళి కృష్ణారావు ఉన్న సమయంలో ఆక్రమణలు లేవని చెప్పటంలో అతిశయోక్తి లేదు. కాలక్రమేణా ఫుట్ పాత్ ఆక్రమణలు అవినీతి అంతులేకుండా పోయిందనేది ప్రజల అభిప్రాయం. పాదచారులు నడవడానికి వినియోగించడాని కి దోహద పడవలసిన ఫుట్పాత్లపై పాదచారులు కొందరు గొడవలకు దిగిన సందర్భాలు లేకపోలేదు. పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ నుంచి హనుమాన్ నగర్ బ్రిడ్జి వరకు ఫుట్పాత్లపై వ్యాపారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఫుట్ పాత్ లపై వ్యాపారం అంటే చిరు వ్యాపారులు సంపన్నులు కాదు. బడుగు బలహీన వెనుకబడిన వర్గాల పేద మధ్యతరగతి వారు అధికంగా ఉన్నారు. నియోజకవర్గానికి కేంద్రం కనుక వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వస్తూపోతూ కొనుగోలు చేస్తుంటారు.స్థానిక బస్టాండ్ సెంటర్ బాలాజీ థియేటర్ సెంటర్ రింగ్ సెంటర్ లోని కొంతమంది చిరువ్యాపారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు. ఇక పోతే ఇటీవల కాలంలో ఫుట్పాత్లపై నిర్వహిస్తున్న ఇడ్లీ బండి వద్ద టిఫిన్ తీసుకెళ్తూ నాసిరకం తో నిర్మించిన డివైడర్ అంచు పగిలి ఒక వ్యక్తి లారీ క్రిందపడి విగత జీవుడై న సంగతి తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో బయటి ప్రపంచానికి తెలియని సంఘటనలు కోకొల్లలు. ఇవన్నీ సంబంధిత మున్సిపాలిటీ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారం లేకపోలేదు.ఇదిలా ఉండగా కేవలం ఇందులో ఒక మునిసిపాలిటీ అధికారులనే పాత్రధారులుగా చెప్పటం సరికాదు మరి నగరం నడిబొడ్డున ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.పురపాలక సంఘం ఆర్ అండ్ బి మరియు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇదంతా జరుగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం దృష్టి సారించి జరిగిన ఘటనలను మరచి ముమ్ముందు తీసుకోవాల్సిన వాటిపై దృష్టి సారించాలని ప్రజలు విశ్లేషకులు పరిశీలకు లుఅభిప్రాయపడుతున్నారు. లేనిచో ముమ్ముందు జరుగు మరెన్నో పరిణామాలకు పై వారందరితో పాటు పాలకులు సైతం బాధ్యత వహించాల్సి వస్తుంది.

# అటవీ పులులు అంచనా

- టైగర్ సెన్సెస్
- పులులు అటవీ పరిరక్షణ

**ఆంధ్రప్రదేశ్ :** ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2006 కోసం ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ డిసెంబర్ ఒకటి నుండి సన్నద్ధమవుతుంది, ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పులుల సంఖ్య అంచిన మరియు అటవీ ఆరోగ్యాన్ని విశ్లేషించడానికి నిర్వహించే అతిపెద్ద వన్య ప్రాణులు పులులు సర్వే , పులులు అటవీ పరిరక్షణకు సూచక జాతులుగా ఉండి, పర్యావరణ సమతుల్యత కొనసాగించడానికి అత్యంత ప్రాముఖ్యం, కాగా ఏలూరు అటవీ విభాగంలోని పాపికొండలు నేషనల్ పార్క్ నార్త్ ఈస్టన్ గాడ్స్ లో పులులు సంరక్షణకుచివరి ప్రధాన అంశముగా ఉండటం తో పాటు తెలంగాణ, చతిస్గడ్, ఒడిశా రాష్ట్రాలు పులులు నివాసాలను కలిపే ముఖ్యమైన కారిడా పని చేస్తుంది, గత కొన్ని ఏండ్ల నుంచి ఏలూరు విభాగంలోనీ పాపికొండ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఉన్న ఉడతవల్లి, కొవ్వాడ, గడ్డపల్లి, పరిసరాల్లో పులులు సంచారం గుర్తించింది,2026 విజయవంతంగా నిర్వహించేందుకు ఏలూరు విభాగం పూర్తిగా ఉందని, పులులు సంరక్షణ, ఆరోగ్యము కొరకు ,జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు, ప్రకటనలో భాగంగా..చర్ల: ప్రతినిధి కుక్కునూరు మండల కేంద్రంలో అటవీశాఖ అధికారులు ప్రకటన తెలియజేశారు. డిసెంబర్ 1 తేదీ నుండి ప్రారంభమయ్యే చూచి సర్వేను నిర్ణీత షెడ్యూల్లో ప్రకారం చేపట్టేందుకు సిబ్బందిని సమీక్షించి, తగు సూచనలు జారీ చేసి ఉన్నారు. కాగా ఫ్రంట్ లైన్ సిబ్బందికి శిక్షణ అందించడంలో కూడా అటుశేఖరిస్తుందని ఏలూరు జిల్లా టివిశాఖ అధికారులు తెలిపారు.

## బహిరంగ సభను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్:** నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారుడిసెంబర్ 3 వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా అక్కన్న పేట రోడ్డు వద్ద బహిరంగ సభ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ .సభకు బద్రత ఏర్పాట్లు,వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ,పార్కింగ్ సౌకర్యం తదితర వాటిపై పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు..ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమంలో పై గౌరవ ముఖ్యమంత్రి గారు హుస్నాబాద్ నియోజకవర్గంలో డిసెంబర్ మూడవ తేదీన పర్యటిస్తున్నారు.అందుకు సంబంధించిన బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.సభకు అందరూ తరలిరావాలని కోరుతున్నముఖ్యమంత్రి గారు హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.ఈ ప్రాంత ఆకాంక్షలు ఇతర సమస్యలు నెరవేర్చే విధంగా ఈ పర్యటన ఉంటుంది..హుస్నాబాద్ నియోజకవర్గ నాలో జిల్లాలకు కేంద్రంగా ఉంది.హుస్నాబాద్ ప్రాంతాన్ని విద్యా, వైద్యం,పారిశ్రామికీకరణ , ఉపాధి అవకాశాలు కల్పన,ఇరిగేషన్ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం..ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారితో పాటు కేబినెట్ మంత్రులు అంతా వస్తున్నారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలంతా పేరు పేరు నా విజ్ఞప్తి చేస్తున్న.. సభకు వచ్చి విజయవంతం చేయాలని

# కాంగ్రెస్ సర్కార్ బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46 పై భగ్గుమన్న బిజె పి శ్రేణులు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆందోళన....జీవో ప్రతుల దహనం... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు




**కరీంనగర్ :** బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు . 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఏన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు , వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ, తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థుల ప్రతిభ









**కొత్తగూడెం:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొత్తగూడెం పట్టణం పోస్టాఫీస్ సెంటర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ 2025 26లో ఆ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆరోగ్యం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వ్యర్థ నిర్వహణ అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న నమూనాలు సందర్శకుల్ని ఆకట్టుకున్నాయి. జూనియర్స్ విభాగంలో 'కార్బన్ ప్యూరిఫికేషన్' మోడల్‌తో పాల్గొన్న 7వ తరగతి ఎం.డి.అమతుల్లా సారా ద్వితీయ బహుమతి సాధించింది. ఈ ప్రాజెక్ట్‌కు సి హెచ్.సవిత గైడ్ టీచర్‌గా మార్గనిర్దేశం చేశారు. 8వ తరగతి విద్యార్థి ఎస్. శారూన్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్‌తో ప్రశంసలు అందుకోగా గైడ్ టీచర్‌గా కె. స్రవంతి వ్యవహరించారు. సీనియర్ విభాగంలో 'స్మార్ట్ సిటీ వ్యర్థ నిర్వహణ' శీర్షికతో 9వ తరగతి విద్యార్థిని భూమిక మూడో బహుమతి దక్కించుకుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంధ్య గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. పర్యావరణ పరిరక్షణపై 'లెట్స్ గ్రీన్ అవర్ ఎన్విరాన్మెంట్' మోడల్‌ను రూపొందించిన 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువా ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. నైనికను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. గైడ్ టీచర్‌గా సిహెచ్. సవిత ఉన్నారు. విద్యా ర్థులు చూపిన సృజనాత్మకత, శ్రద్ధ ప్రశంసనీయమని పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ రూబి, సిస్టర్ నిర్మల అభినందించారు.

# మీ మెదడు ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉండాలన్నా.. చురుగ్గా పనిచేయాలన్నా..



కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాగో మన శరీరానికి మెదడు అలాగ పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి కంప్యూటర్ హార్డ్ డిస్క్ కన్నా మెదడు ఇంకా ఎక్కువ పనులనే నిర్వహిస్తుంది. కేవలం మెమొరీ స్టోరేజ్ కోసం మాత్రమే కాదు, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనా శక్తికి, చర్యలు, ప్రతిచర్యలకు ఇలా అనేక రకాల క్రియలను నిర్వహించేందుకు మెదడు నిరంతరం పని చేస్తూనే ఉంటుంది. అయితే మెదడు యాక్టివ్‌గా ఉండే విధానాన్ని బట్టి వ్యక్తి తెలివితేటలు, ప్రతిభాపాటవాలు మారుతాయి. కొందరి మెదడు మరీ అతి యాక్టివ్ గా పనిచేస్తుంది. అలాంటి వారి మేథస్సు అధికంగా ఉంటుంది. వారు అన్నింట్లోనూ రాణిస్తారు. ఇక మెదడు యాక్టివ్‌గా ఉండాలన్నా, తెలివితేటలు పెరగాలన్నా మనం రోజూ కొన్ని రకాల పనులను చేయాల్సి ఉంటుంది. అలాగే పలు ఆహారాలను కూడా తీసుకోవాలి. దీని వల్ల మెదడును చురుగ్గా పనిచేసేలా చేయవచ్చు.మెదడు చురుగ్గా పనిచేయాలంటే రోజూ గణిత సంబంధ సమస్యలను పరిష్కరిస్తుండాలి. అలాగే పజిల్స్ పూర్తి చేయాలి. మెదడుకు మేత పెట్టే ప్రశ్నలకు సమాధానాలను రాబట్టాలి. ఈ విధంగా చేయడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్ గా మారుతుంది. ఉత్తేజంగా పనిచేస్తారు. అలాగే ఎవరికి ఉన్న హాబీలను రోజూ వారు పూర్తి చేయాలి. అంటే ఉదాహరణకు పెయింటింగ్, సంగీతం వినడం, పుస్తకాలను చదవడం, ప్రకృతిలో గడపడం వంటివన్నమాట. ఈ హాబీలను రోజూ పాటిస్తుంటే మెదడుకు ప్రశాంతత లభిస్తుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వీలైనంత సేపు వ్యాయామం చేయాల్సి ఉంటుంది. వ్యాయామం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. మెదడుకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా మారుతుంది. చురుగ్గా పనిచేస్తారు.

క్యాలరీలు, వ్యాధులు..ఇక నిత్యం మన శరీరానికి కావల్సిన ఆహారం మోతాదు కన్నా కాస్త తక్కువ మోతాదులో ఆహారాన్ని తినాలి. అంటే రోజూ ఒక వ్యక్తి సుమారుగా 2వేల క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తింటుంటే కాస్త తక్కువగా.. అంటే.. సుమారుగా 1800 లేదా 1900 క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని తినాలన్నమాట. దీని వల్ల కూడా మెదడు యాక్టివ్‌గా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల మెదడు వయస్సు తగ్గుతుందట. అంటే మెదడు కూడా యవ్వనంగా ఉంటుందని చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చాలా మంది హైబీపీ, డయాబెటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. కానీ ఈ వ్యాధులను నియంత్రణలో ఉంచుకుంటే లేదా రాకుండా చూసుకుంటే అలాంటి వారి మెదడు కూడా యాక్టివ్‌గా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు.ఆహారాలు..మద్యం సేవించడం, పొగ తాగడం మానడం వల్ల కూడా మెదడు యాక్టివ్‌నెస్ పెరుగుతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మెదడు చురుగ్గా ఉండాలంటే మనస్సును ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండేలా చూసు కోవాలి. కోపం పనికిరాదు. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాదు, జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇక నిత్యం తగినన్ని గంటలపాటు నిద్రించడం, తలకు ఎలాంటి దెబ్బలు లేదా గాయాలు తగలకుండా చూస ుకోవడం వంటి పనుల వల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఇక మెదడు ఆరోగ్యానికి పలు ఆహారాలు కూడా దోహదం చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తింటున్నా కూడా మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా బాదం పప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు మారుతుంది.

# హిట్‌మ్యాన్ విధ్వంసం షురూ 3 మ్యాచ్‌లలో 11 రికార్డులు




హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరోసారి మైదానంలోకి దిగడానికి సిద్ధమవుతున్నాడు. నవంబర్ 30 నుంచి ప్రారంభమవుతున్న సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఓపెనర్‌గా తనదైన శైలిలో రాణించడానికి రోహిత్ సిద్ధంగా ఉన్నాడు. రాంచీలో ఇప్పటికే తీవ్రంగా ప్రాక్టీస్ చేసిన రోహిత్, ఆస్ట్రేలి యాతో జరిగిన గత వన్డే సిరీస్ లాగే ఈ సిరీస్‌లో కూడా మెరుపులు మెరిపించే అవకాశం ఉంది. కేవలం మూడు మ్యాచ్‌ల ఈ వన్డే సిరీస్ రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే ఈ సిరీస్‌లో ఏకంగా 5 మెయిన్ రికార్డులు, 11 అద్భుతమైన ఘనతలు సాధించే అవకాశం ఉంది.టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఏకంగా 5 ముఖ్యమైన ప్రపంచ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో 98 పరుగులు చేస్తే, రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో 20,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరతాడు. అలాగే, వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (351) కొట్టిన పాకిస్తాన్ దిగ్గజం షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి రోహిత్‌కు కేవలం 7 సిక్సర్లు మాత్రమే అవసరం. ఓపెనర్‌గా ఇప్పటివరకు 15,787 పరుగులు చేసిన రోహిత్, మరో 213 పరుగులు చేస్తే 16,000 పరుగుల మార్క్‌ను చేరుకుంటాడు. ముఖ్యంగా ఓపెనర్‌గా క్రిస్ గేల్ (338 సిక్సర్లు) రికార్డును అధిగమించడానికి 8 సిక్సర్లు, ఓపెనర్‌గా అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన ఏకైక భారతీయుడిగా నిలవడానికి ఒక సెంచరీ అవసరం.ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ స్వదేశంలో, సౌతాఫ్రికాపై అనేక అరుదైన ఘనతలు సాధించగలడు. సౌతాఫ్రికా పై మరో 27 పరుగులు చేస్తే, ఆ జట్టుపై 2,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేస్తాడు. అలాగే ఈ జట్టుపై అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డుకు మరో 7 సిక్సర్లు దూరంలో ఉన్నాడు. భారత గడ్డపై వన్డే ఫార్మాట్‌లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్‌కు 133 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన మూడో భారతీయ ఆటగాడు అవుతాడు.హిట్ మ్యాన్ జట్టు విజయాలలో కూడా తన మార్క్ చూపించబోతున్నాడు. భారత్ గెలిచిన అంతర్జాతీయ మ్యాచ్‌లలో 12,000 పరుగులు పూర్తి చేయడానికి అతనికి కేవలం 30 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ఓపెనర్ అవుతాడు. అంతేకాకుండా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలపై వన్డేల్లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్ 36 పరుగులు దూరంలో మాత్రమే ఉన్నాడు. ఈ రికార్డులన్నీ ఈ సిరీస్‌ను రోహిత్ శర్మకు ఒక చారిత్రక ఘట్టంగా మార్చనున్నాయి.

# మరోసారి విఫలమైన అభిషేక్ శర్మ పంజాబ్ ఓటమి



ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025)లో మరోసారి విఫలమ య్యారు. పంజాబ్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న అభిషేక్ శర్మ.. వరుసగా రెండవ మ్యాచ్‌లో బ్యాటింగ్‌తో ఆకట్టు కోలేక పోయాడు. శుక్రవారం (నవంబర్ 28) హైద రాబాద్‌లోని జింఖానా మైదానంలో హర్యానాతో జరిగిన మ్యాచ్ లో.. 208 పరుగుల లక్ష్య ఛేదనలో అతను భారీ స్కోర్ చేయాల్సి ఉండగా కేవలం 6 పరుగులకే ఔటయ్యాడు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే..దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025లో హర్యా నా జట్టు 'సూపర్ ఓవర్'లో పంజాబ్‌పై విజయం సాధించింది. పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మను విజయవంతంగా అడ్డు కున్న హర్యానా జట్టు ఈ టోర్నీలో తొలి విజ యాన్ని ఖాతాలో వేసుకుంది. 'సూపర్ ఓవర్' లో తొలు త బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ జట్టును హర్యానా పేస్ బౌలర్ అన్షుల్ కంబోజ్ హడలెత్తిం చాడు. మూడు బంతుల్లో ఒక పరుగు మాత్రమే ఇచ్చి అభిషేక్ శర్మ (0), సాన్‌వీర్ సింగ్ (0)లను అవుట్ చేశాడు. దీంతో రెండు పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హర్యానా తొలి బంతికే నిషాంత్ (4 నాటౌట్) ఫోర్ కొట్టడంతో విజయం సాధించి ంది.అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన హర్యానా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (26 బంతుల్లో 51), నిశాంత్ (32 బంతుల్లో 61) అర్ధశతకాలతో రాణించారు. పంజాబ్ బౌలర్లలో అశ్వని కుమార్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి సరిగ్గా 207 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్ కు వెళ్లింది. పంజాబ్ బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (6) విఫలం కాగా... అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (37 బంతుల్లో 81) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, యుజువేంద్ర చహల్, సామంత్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ లోనే రెండుసార్లు అభిషేక్‌ను అవుట్ చేయడంతో పాటు పరుగులు కట్టడి చేసిన హర్యానా బౌలర్ అన్షుల్ కంబోజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# గంభీర్ ఎమోషనల్ అయితే కష్టమే




సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్, రవిచంద్రన్ అశ్విన్‌తో తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆటగాడిగా గంభీర్ ఎమోషనల్ అవతార్ తనకు తెలుసని, కోచ్‌గా కూడా డ్రెస్సింగ్ రూంలో అదే భావోద్వేగాలను కొనసాగిస్తే అది జట్టుకు మంచిది కాదని డివిలియర్స్ బాంబ్ పేల్చారు. సౌతాఫ్రికా తరపున ఆడిన గొప్ప ఆటగాళ్లలో ఒకరైన ఏబీ డివిలియర్స్, కోచ్‌గా గౌతమ్ గంభీర్ నాయకత్వ శైలి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారత జట్టు గురించి చెప్పాలంటే ఇది నిజంగా కష్టం. నాయకత్వ విషయంలో (గౌతమ్ గంభీర్) ఎలా ఉంటారో నాకు తెలియదు. ఆటగాడిగా అతను చాలా ఎమోషనల్ వ్యక్తి అని నాకు తెలుసు. ఒకవేళ డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్‌గా కూడా అతను అదే విధంగా ఎమోషనల్‌గా ఉంటే, అది సాధారణంగా జట్టుకు మంచిది కాదు" అని డివిలియర్స్ అన్నారు.అయితే తెరవెనుక గంభీర్ ఎలాంటి కోచ్ లేదా నాయకుడు అనే విషయం తనకు తెలియదని, ఏది సరైనది, ఏది తప్పు అని చెప్పలేనని కూడా డివిలియర్స్ స్పష్టం చేశారు. సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తున్నాయి.కొంతమంది ఆటగాళ్లకు మాజీ ఆటగాడు కోచ్‌గా ఉండటం సౌకర్యంగా ఉంటుంది, మరికొందరికి ఆటకు సంబంధం లేని అనుభవజ్ఞుడైన కోచ్ కంఫర్ట్‌గా ఉంటారని ఆయన వివరించారు. రవిచంద్రన్ అశ్విన్, గంభీర్, సౌతాఫ్రిక ా కోచ్ శుక్రి కాన్రాడ్?ల విభిన్న కోచింగ్ శైలులే సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అని డివిలియర్స్‌ను అడిగారు. "ఇది కష్టమైన ప్రశ్న, ఎందుకంటే నేను శుక్రి కింద ఎప్పుడూ ఆడలేదు అలాగే గౌతమ్ గంభీర్, మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్కేట్ ఉన్న భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా నేను లేను. టీమ్‌లో అది గొప్పగా కనిపిస్తుంది, కానీ తెరవెనుక పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు" అని డివిలియర్స్ చెప్పారు.తాను గ్యారీ కిర్‌స్టన్ వంటి మాజీ ఆటగాడి కింద ఆడటం చాలా ఇష్టమని, ఇది కొందరు ఆటగాళ్లకు ఉత్సాహం ఇస్తుందని డివిలియర్స్ తెలిపారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పదేపదే తప్పులు చేయడంతో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓటమి పాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలి, జట్టు ఎంపికపై నిరంతరంగా విమర్శలు కొనసాగుతున్నాయి.

# ఈక్విటీగా రీట్స్ పునఃవర్గీకరించిన సెబీ




రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్స్)ను ఈక్విటీ సంబంధిత సాధనాలుగా శుక్రవారం మార్కెట్ రెగ్యులేటర్ సెబీ పునఃవర్గీకరించింది. వచ్చే ఏడాది మొదలు ఈ మార్పు అమల్లోకి రానున్నది. మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్), స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఐఎఫ్‌లు) ద్వారా మరింత ఎక్కువమంది రీట్స్ పెట్టుబడుల్లో భాగం కావాలన్న లక్ష్యమే సెబీ నిర్ణయం వెనుక కనిపిస్తున్నది. అయినప్పటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్స్) మాత్రం హైబ్రిడ్ సాధనాలుగానే కొనసాగనున్నాయి. 'జనవరి 1, 2026 నుంచి మ్యూచువల్ ఫండ్స్, స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ ద్వారా రీట్స్‌లోకి వెళ్లే పెట్టుబడులు.. ఈక్విటీ సంబంధిత సాధనాల్లోకి వచ్చిన పెట్టుబడులుగానే పరిగణిస్తారు' అని ఓ తాజా సర్క్యులర్‌లో సెబీ పేర్కొన్నది.కాగా, డిసెంబర్ 31దాకా డెట్ స్కీములు, ఎస్ఐఎఫ్ వ్యూహాల ద్వారా వచ్చే రీట్ పెట్టుబడులకు జనవరి 1 నుంచి వచ్చే మార్పు నుంచి మినహాయింపు ఉండనున్నది. ఈ పెట్టుబడులను ప్రస్తుత నిబంధనల ప్రకారమే చూస్తామని సెబీ వెల్లడించింది. అయితే ఏఎంసీలు మార్కెట్ పరిస్థితులనుబట్టి, మదుపరుల ప్రయోజనాల ఆధారంగా క్రమేణా ఆ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. ఈ మేరకు అప్‌డేట్ అయిన స్క్రిప్ వర్గీకరణ జాబితాను మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ యాంఫీ తమ భాగస్వాములందరికీ తెలియజేయనున్నది. ఇక వచ్చే ఏడాది జూలై 1 నుంచి ఈక్విటీ సూచీలకు రీట్స్ కూడా తోడవనున్నాయన్న సంగతి విదితమే.సామాజిక మాధ్యమాల్లో.అన్ని రెగ్యులేటెడ్ సంస్థలు, వారి ఏజెంట్లు తమతమ సామాజిక మాధ్యమాల్లోని హోమ్ పేజీపై నమోదిత పేరు, రిజిస్ట్రేషన్ నెంబర్లను తప్పకుండా ప్రముఖంగా చూపాలని సెబీ స్పష్టం చేసింది. కొన్ని అక్రమాలకు దారితీస్తుండటంతోనే ఈ మేరకు ఆయా సంస్థలకు సూచించింది. సోషల్ మీడియాపై వచ్చే సమాచారం సెబీ రెగ్యులేటెడ్ వ్యక్తులదా? లేక అన్‌రిజిస్టర్డ్ వ్యక్తులదా? అని తెలుసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించే సెబీ ఈ ప్రతిపాదనల్ని చేసినట్టు చెప్తున్నారు. ఇన్వెస్టర్లు తప్పుదోవపట్టకుండా కూడా ఇది పనికొస్తుందని సెబీ భావిస్తున్నది. ఇక మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేయడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా సెబీ తెలిపింది.డ్రోన్‌ఆచార్యపై నిషేధంఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ప్రొసీడింగ్స్ దుర్వినియోగం, మోసపూరిత కార్పొరేట్ ప్రకటనలకుగాను డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ లిమిటెడ్ (డీఏఐఎల్), దాని ప్రమోటర్లు, మరికొందరిని సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి రెండేండ్లదాకా సెబీ నిషేధించింది. అంతేగాకుండా రూ.75 లక్షలదాకా జరిమానాలనూ విధించింది. కంపెనీ ప్రమోటర్లుగానేగాక, ఎండీగా ఉన్న ప్రతీక్ శ్రీవాత్సవ, సీఎఫ్‌వోగా ఉన్న నిఖితా శ్రీవాత్సవపై రూ.20 లక్షల చొప్పున ఫైన్ పడింది. ఇక డీఏఐఎల్‌తోపాటు , ఇన్‌స్టాఫిన్ ఫైనాన్షియల్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌పీ, సందీప్ ఘూటేలపై రూ.10 లక్షల చొప్పున జరిమానా వేసింది. మరో రూ.5 లక్షల ఫైన్ మైక్రో ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సెబీ విధించింది. 2022 డిసెంబర్ 23న బీఎస్ఈ ఎస్ఎంఈ వేదికపై డీఏఐఎల్ ఈక్విటీ షేర్లు నమోదయ్యాయి. ఐపీవో ద్వారా రూ.33.96 కోట్లను ఇన్వెస్టర్ల నుంచి ఈ సంస్థ సమీకరించింది. అయితే మదుపరులు షేర్లను కొనేందుకు తప్పుడు ప్రకటనలు ఇచ్చారని, తద్వారా లేని డిమాండ్‌ను సృష్టించారని సెబీ అంటున్నది.

# కాస్త పెట్టుబడి పెట్టగలిగితే భారీ డిమాండ్




మీ దగ్గర రూ.5 నుంచి రూ.10 లక్షల పెట్టుబడి పెట్టే అంత సామర్థ్యం ఉంటే.. మంచి డిమాండ్ ఉన్న ఓ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. చాలా మంది దగ్గర డబ్బు ఉంటుంది. కానీ, ఏ బిజినెస్ చేయాలో అవగాహన ఉండదు. దాదాపు ప్రతి పనికి అనుభవం ఉండాలి. ఆ పనిలో ఒక స్థాయికి చేరుకున్న తర్వాత వ్యాపారం చేయాలంటారు. కానీ, కొన్ని వ్యాపారాలకు అలాంటి అనుభవం అవసరం లేదు. అందులో ఒకటి సెంట్రింగ్ బిజినెస్.నిర్మాణ రంగం ఎప్పుడూ మూడు పువ్వులు ఆరు గాయాలుగా కళకళలాడుతూ ఉంటుంది. ఆ రంగంలో ఒక భాగంగా ఉండే సెంట్రింగ్ చేస్తూ రెండు చేతులా సంపాదించుకోవచ్చు. పైగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్లు కూడా లబ్ధిదారులకు మంజూరు కావడంతో దాదాపు ప్రతి చోటా కొత్త ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కొత్తగా సెంట్రింగ్ బిజినెస్ మొదలు పెట్టాలంటే ఇదే సరైన సమయం. ఎందుకంటే ఇప్పటికే ఉన్న సెంట్రింగ్ సెక్టార్ డిమాండ్‌ను తీర్చలేకపోతుంది. సెంట్రింగ్ లేక చాలా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతోంది.అందుకే ఓ రూ.5 లక్షలతో నాలుగు గదుల ఇంటికి సరిపడా సెంట్రింగ్ మెటీరియల్ (ఐరన్ షీట్లు, పిల్లర్ బాక్సులు, కర్రలు) కొనుగోలు చేసి, ఓ మంచి సెంట్రింగ్ మేస్త్రీ, కొంత మంది హెల్పర్స్‌ను మాట్లాడుకొని.. సెంట్రింగ్ బిజినెస్ మొదలుపెట్టొచ్చు. మీరు చేయాల్సిందల్లా.. ఇంటి యజమానితో కాంట్రా క్ట్ మాట్లాడు కోవడం, మేస్త్రీ, హెల్పర్స్‌కు రోజువారి వేతనాలు ఇస్తే సరిపోతుంది. కొన్ని నెలల్లోనే మీ పెట్టుబడి వచ్చేసి, ఆ తర్వాత లాభాలు పొందవచ్చు. పైగా మీరు కొన్న సెంట్రింగ్ మెటీరియల్ పాడైయ్యేది కాదు. ముందు ఒక ఇంటికి సరిపడ మెటీరియల్ కొని, ఆ తర్వాత వచ్చే రాబడితో మెటీరియల్ పెంచుకుంటూ పోతే సెంట్రింగ్ సామ్రాజ్యాన్ని స్థాపించవచ్చు.

# క్రెడిట్ కార్డ్ స్కామ్‌తో పోగొట్టుకున్న డబ్బులు పొందడం ఎలా




డిజిటల్ చెల్లింపులు పెరగడం, రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ మంది కార్డులపై ఆధారపడటం వలన క్రెడిట్ కార్డ్ స్కామ్‌లు సర్వసాధారణం అయిపోతున్నాయి. చాలా మంది తమ డబ్బును నష్టపోతున్నారు. అలాంటి సమయాల్లో ఆర్బీఐ నిబంధనలు అనుసరిస్తూ.. కొన్ని పద్ధతులు పాటిస్తే పోగొట్టుకున్న డబ్బు తిరిగి మీ చేతికి వచ్చే అవకాశం ఉంది. ఇంతకీ ఏం చేయాలంటే.కార్డ్‌ను వెంటనే బ్లాక్ చేయండి క్రెడిట్ కార్డ్ స్కామ్ జరిగిందని మీరు గమనిస్తే ఫస్ట్ చేయాల్సిన పని తదుపరి నష్టాన్ని ఆపడం. మీరు అనుమానాస్పద లావాదేవీని చూసిన వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. మీరు దీన్ని బ్యాంక్ మొబైల్ యాప్, నెట్ బ్యాంకింగ్ పేజీ లేదా 24ఐ7 కస్టమర్ కేర్ నంబర్ ద్వారా సులభంగా చేయవచ్చు.ఫిర్యాదు దాఖలు చేయండి కార్డ్ బ్లాక్ చేసిన తరువాత మోసపూరిత లావాదేవీ గురించి మీ బ్యాంకుకు తెలియజేయండి. చాలా బ్యాంకులు వివాద ఫారమ్ నింపమని మిమ్మల్ని అడుగుతాయి. ఈ ఫారమ్‌లో సాధారణంగా లావాదేవీ మొత్తం, తేదీ, , మీరు చెల్లింపును ఆమోదించలేదని నిర్ధారించే రాతపూర్వక ప్రకటన వంటి వివరాలు అవసరం. దర్యాప్తు ప్రారంభించడానికి ఈ దశ చాలా అవసరం.అన్ని అధికారిక ప్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదులు చేయండిమీ కేసును బలోపేతం చేయడానికి, మీ ఫిర్యాదును అన్ని అధికారిక మార్గాల్లో నమోదు చేయండి. ఇందులో బ్యాంక్ కస్టమర్ కేర్, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, మీ సమీప పోలీస్ స్టేషన్‌లో అధికారిక నమోదు చేయండి. క్రెడిట్ కార్డ్ మోసాల వల్ల డబ్బు పోతే, %=దీ×% నిబంధనల ప్రకారం దాన్ని తిరిగి పొందవచ్చు. వెంటనే కార్డును బ్లాక్ చేసి, బ్యాంకుకు ఫిర్యాదు చేయండి. అనంతరం %=దీ×% ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, పోలీసులకు తెలియజేయండి. అన్ని లావాదేవీ రికార్డులను భద్రపరచడం ద్వారా మీ డబ్బును తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.సమయం, తేదీ, మొత్తం, మోసం ఎలా జరిగింది వంటి వివరాలను అందించడం వలన వేగవంతమైన చర్య తీసుకోవడానికి సహాయపడుతుంది.ప్రతి రికార్డును సేవ్ చేయండిమోసానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని సేవ్ చేయండి. ఇందులో టెక్స్ట్ అలర్ట్‌లు, కాపీలు, లావాదేవీ స్క్రీన్‌షాట్‌లు, బ్యాంకుతో ఇమెయిల్‌లు ఉంటాయి. ఈ రికార్డులు మీ క్లెయిమ్‌కు మద్దతు ఇవ్వడంలో, బ్యాంక్ నిబంధనలు, నియమాలను బట్టి మీ డబ్బును తిరిగి పొందడంలో సహాయపడతాయి.

## నా మాట ముక్కుసూటిగా ఉంటుంది
# బాలకృష్ణ పవర్ ఫుల్ స్పీచ్



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో 'అఖండ 2: తాండవం' ఒకటి. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిదే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్లు అన్నీ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఇప్పుడు ఈ ప్రమోషన్స్ లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ వేదికగా మాసివ్ తాండవం టీజర్ రిలీజ్ చేశారు. ఇందులో బాలయ్య లుక్స్, గెటప్, డైలాగ్స్, తమన్ బీజీఎమ్ హైలెట్ అయ్యాయి. అతను చెడుతో పోరాడడు, దానిని నాశనం చేస్తాడు అంటూ వచ్చిన నిమిషం నిడివి ఉన్న ఈ వీడియో అలరిస్తోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుకను శుక్రవారం కూకట్ పల్లిలో నిర్వహించారు మేకర్స్.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "దైనందన కార్యక్రమాల్లో పడిపోయి నిత్యవసర వస్తువులతో పాటు సినిమాను కూడా ఎంచుకున్నాడు ప్రేక్షకుడు. అలాంటి సినిమా బాగుండాలి.. చలనచిత్ర పరిశ్రమలో ఉన్న పెద్దలు దీని గురించి ఆలోచించాలి. సినిమాకు భాష తేడా గానీ, ఆడమగ తేడా లేదు. కొన్ని తప్పులు చేసాను.. అప్పుడు తెలుసుకున్నాను ఆత్మను పట్టుకోవాలని. నన్ను అర్థం చేసుకునే దర్శకులతో పని చేస్తున్నాను. అది కూడా మీ కోసమే. మంచి సినిమా చేయాలి. 2021లో అఖండ ఇచ్చారు.. ప్రపంచం అంతా భయపడుతున్న సమయంలో అఖండ సినిమాను విడుదల చేసారు.. థియేటర్‌కే రారు అన్నపుడు ఆ సినిమాను ఘనవిజయం అందించారు. మంచి సినిమా వస్తే ఎప్పుడూ ఆదరిస్తారని అఖండతో నిరూపించారు. శివుడి తోడుగా చెప్తున్నాను.. ఆ త్రినేత్రుడి వీక్షణ సృష్టి నాలోకి వచ్చింది.. ఆయన త్రిశూలం నా ఆయుధానికి శక్తి శౌర్యమే ఉంటుంది.. మీరే చూస్తారు రేపు సినిమా. బోయపాటి శ్రీనుతో సినిమా చేయాలనుకుంటే మూడే నిమిషాలు మాట్లాడుకుంటాం. మాది సినిమా కాదు.. యజ్ఞం. నటన అంటే అరవడం, ఏడవడం కాదు.. యాక్టింగ్ అంటే ఇంకో ఆత్మలోకి ప్రవేశించడం. నేను పాదరసం లాంటోన్ని.. దేనికైనా ఛాలెంజ్. నా మాట ముక్కుసూటిగా ఉంటుంది.. ఎన్నో పండగలు చేసుకోబోతున్నాం ఈ సినిమాకు.. అన్ని ప్రాంతాల్లో కూడా. అప్పుడు అందరూ రండి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు.మొన్న యుపీ సిఎం యోగి ఆదిత్యనాథ్ గారిని కలిస్తే 15 నిమిషాలు చూసి అభినందించారు. సనాతన ధర్మం గురించి చాలా బాగా చెప్పారన్నారు. సనాతన ధర్మం శక్తిని, పరాక్రమాన్ని చూపించాం ఈ సినిమాలో. ఛత్రపతి శివాజీ సైన్యంలో కూడా అఘోరాలు ఉండేవాళ్లు. సరిహద్దును కాపాడటానికి సైనికులు ఉంటే.. ధర్మాన్ని కాపాడటానికి ఉన్నవాళ్లే అఘో రాలు. బాలయ్య సినిమా అంటే ఉగాది పచ్చడి.. అన్ని ఉండాలి. థమన్ ఈ సినిమాకు బలం. అఖండలో పిల్లలు, ప్రకృతి జోలికి వస్తే దేవుడు ఆవహిస్తాడు.. ఇవన్నీ మితిమీరితే మనిషే దైవాన్ని ఆవహించుకుంటాడు.. ఇదే ఈ సినిమా కథ. విజయాలకు పొంగిపోను.. అపజయాలకు .. నా అభిమానులు నా వెన్నంటే ఉన్నారు. జీవహింస చేయకండి.. ఫ్యాన్స్ మీకే చెప్తున్నాను. వాటికి కూడా జీవించే హక్కు ఉంటుంది." అని అన్నారు.

# మెగా హీరోల సినిమాలతో బిజీగా టాప్ డైరెక్టర్



టాలీవుడ్ ఇప్పుడు భారతీయ సినిమాలో అతి పెద్ద శక్తిగా మారింది. బాహుబలి, ఆర్ఆర్ఆర్, పుష్ప, కల్కి 2898 ఏడీ వంటి సినిమాలతో తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోం ది. ఈ పాన్-ఇండియా విజయాలు కేవలం నటీనటులకే కాదు, దర్శకులకూ భారీ ఫాలోయింగ్‌ను తెచ్చిపెట్టాయి. రాజమౌళి, సుకుమార్, ప్రశాంత్ వర్మ, నాగ అశ్విన్ వంటి దర్శకుల పేరు ఇప్పుడు దేశవ్యాప్తంగా బ్రాండ్‌లా మారింది.వారి స్టోరీ టెల్లింగ్, టెక్నికల్ బ్రిలియన్స్, భారీ విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఫలితంగా తెలుగు దర్శకులు ఇప్పుడు పాన్-ఇండియా స్థాయిలో అత్యంత డిమాండ్‌లో ఉన్న టాలెంట్‌గా ఎదిగా రు. స్టార్? హీరోల సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు.అయితే టాలీవుడ్‌లో ఒక డైరెక్టర్ డైరీ చాలా ఆసక్తికరంగా ఉంది. ఆ డైరీలో మెగా ఫ్యామిలీ హీరోల పేర్లతో మాత్రమే 2030 వరకు దాదాపు పదేళ్ల షెడ్యూల్ ఇప్పటికే లాక్ అయిపోయింది. ఒక్కో ప్రాజెక్ట్ మధ్య రెండు నుంచి మూడేళ్ల గ్యాప్‌తో, ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ టెంప్లేట్‌ను అనుసరిస్తూ, ఈ దర్శకుడు మెగా ఫ్యామిలీతో దీర్ఘకాలిక బాండ్ ఏర్పరచుకున్నాడు. ఇంతకీ ఎవరా డైరెక్టర్?? లెక్కల మాస్టారుగా పేరుగాంచిన దర్శకుడు సుకుమార్? .2018లో రామ్ చరణ్‌తో మొదలైన సుక్కు-మెగా బంధం రంగస్థలం ద్వారా పాన్-ఇండియా గుర్తింపు సాధించింది. ఆ తర్వాత అల్లు అర్జున్‌తో పుష్ప: ది రైజ్ (2021), పుష్ప 2: ది రూల్ (2024) సిరీస్ ద్వారా భారతీయ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఇప్పుడు మూడు కొత్త ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. రామ్ చరణ్‌తో కొత్త చిత్రం మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం, రంగస్థలం కంటే భారీ స్థాయిలో తెరకెక్క నుంది.అల్లు అర్జున్‌తో పుష్ప 3: రాంపేజ్ 2027లో షూటింగ్ ప్రారంభ ం, స్టోరీ రెడీ అయ్యిందని టాక్?. అల్లు అర్జున్‌తో మరో ఒరిజినల్ స్క్రిప్ట్ పుష్ప సిరీస్ తర్వాత వరుసగా రెండో ప్రాజెక్ట్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ విషయంపై మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ, 'సుకుమార్? డైరీలో మెగా హీరోల ప్రాజెక్టులు దాదాపు పదేళ్ల పాటు లాక్ అయ్యాయి. ప్రతి స్క్రిప్ట్ ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టిస్తుంది' అని క్లారిటీ ఇచ్చారు. అంటే మరో ఐదేళ్లు మెగా అభిమానులు వరుస విజయాలు సెలబ్రేట్? చేసుకునేందుకు రెడీ అయిపోవచ్చన్నమాట!

# అతడితోనే నా ఫస్ట్ కిస్



ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా రాజు వెడ్స్ రాం బాయి. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ చిన్న సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ టాక్ తో సత్తా చాటుతుంది. ఇందులో కథానాయికగా నటించి అందరి దృష్టిని ఆకర్షించింది తేజస్వి రావు. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అట్రాక్షన్ హీరోయిన్?గా ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.రాజు వెడ్స్ రాంబాయి.. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా. ఇందులో రాంబాయి పాత్రలో నటించి అందరి దృష్టిని ఆకర్షించిన హీరోయిన్ తేజస్వి రావు. సహజ సౌందర్యం.. అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సిని మాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముందు షార్ట్ ఫిల్మ్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది. ఇటీవలే కమిటీ కుర్రోళ్లు సినిమాలో మెప్పించింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో మరోసారి అందర్నీ అలరించింది. అంతకు ముం దు షార్ట్ ఫిల్మ్, రీల్స్ ద్వారా సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది సెన్సేషన్ అయ్యింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తేజస్విని.. తన ఫస్ట్ కిస్ గురించి చెప్పింది. ఫస్ట్ క్లాస్ లో తన పక్కన కూర్చొన్న అబ్బాయి ఎరేజర్ కింద పడేశాడని.. అది తీయమని తనను అడిగాడని.. ఎరేజర్ తీద్దామని బెంచ్ కిందకు దిగానని.. అప్పుడు అతడు సైతం బెంచ్ కిందకు వచ్చి బుగ్గ మీద కిస్ చేశాడని తెలిపింది.అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుం డగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. అప్పుడు అది క్యూట్ మూమెంట్ అని.. అప్పటికీ అది కిస్ అని కూడా తనకు తెలియదని తెలిపింది. ప్రస్తుతం తేజస్వి రావు చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతుండగా.. నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. అసలు ఫస్ట్ క్లాస్ లోనే ఇలాంటి ఘటన జరిగిందా.. ? అది ఇంకా గుర్తుందా అంటూ రియాక్ట్ అవుతున్నారు. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. తేజస్వి రావు.. షార్ట్ ఫిల్మ్ ద్వారా పాపులర్ అయిన ఈ అమ్మాయి.. కమిటీ కుర్రోళ్లు సినిమాతో వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు రాజు వెడ్స్ రాంబాయి సినిమాతో కథానాయికగా ప్రశంసలు అందుకుంది. అలాగే సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది.

# ఒక్క కిస్‌కు కోటిరూపాయలు అందుకున్న బ్యూటీ



సినిమాల్లో రొమాంటిక్ సీన్స్, లిప్ లాక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి. ఒకప్పుడు సినిమాలో రొమాంటిక్ సీన్స్ కనిపిస్తే ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇప్పుడు సినిమాలో అవి తప్పని సరిగా ఉంటున్నాయి. ఏ కంటెంట్ సినిమా అయినా సరే లిప్ లాక్స్, రొమాంటిక్ సీన్స్ అనేవి చాలా కామన్ అయ్యాయి.. అయితే ఓ హీరోయిన్ లిప్ లాక్ సిన్ కోసం ఏకంగా కోటిరూపాయలు అందుకుందట. ఒక్క కిస్ సీన్ కోసం ఆమెకు ఏకంగా కోటి రూపాయిలు ఇవ్వడానికి నిర్మాతలు కూడా ఓకే చెప్పారట. అప్పటిలో ఆ వార్త పెద్ద చర్చమశనీయం అయ్యింది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరు.? ఎందుకు ఆమెకు కోటి రూపాయిలు ఆఫర్ చేశారు ది చూ ద్దాం.!ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్‌లాంటి స్టార్ హీరోలతో సినిమాలు. ఇప్పుడు ఆఫర్స్ కోసం ఎదురుచూపులు బాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు అగ్ర హీరోయిన్లుగా కొనసాగినవారిలో మాధురీ దీక్షిత్ ఒకరు. ఈ అందాల ముద్దుగుమ్మను దేశవ్యాప్తంగా అభిమా నులున్నారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి ఇండస్ట్రీలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. ఇప్పుడు బుల్లితెరపై సందడి చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా మాధురీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఆమె ఓ సినిమాలో చేసిన లిప్ లాక్ సీన్ ఖరీదు గురించి నెట్టింట చర్చ జరిగింది.రూ. 5 కోట్లు పెడితే.. రూ.60 కోట్ల కలెక్షన్లుఒక్క సినిమా కూడా చేయలేదు కానీ ఊపేస్తోంది.. సోషల్ మీడియా సెన్సేషన్ ఈ భామ1988లో థియేటర్లలో సూపర్ హిట్ అయిన దయావన్ సినిమాలో వినోద్ ఖన్నా, మాధురీ దీక్షిత్ జంటగా నటించారు. ఇందులో హీరోహీరోయిన్లు మధ్య ఓ లిప్ లాక్ సీన్ ఉంది. ఈ సన్నివేశం అప్పట్లో పెద్ద రచ్చ చేసింది. ఎందుకంటే అప్పటికే మాధురీ స్టార్ హీరోయిన్ కూడా. అలాంటి అగ్ర కథానాయిక ఏ కారణంతో ముద్దు సీన్ లో నటించాల్సి వచ్చిందా అని సందేహాలు వ్యక్తమయ్యాయి. గతంలో దీని పై స్పందించిన మాధురీ ఆసక్తికర వియాలను పంచుకున్నారు. "నేను ఆ సన్నివేశంలో నటించాల్సి ఉండకూడదు. ముఖ్యమైనది కాకపోయినా సరే ఆ సీన్ పెట్టారనిపిస్తుంది. నేను దానికి నో చెప్పి ఉండాల్సింది. " అని చెప్పుకుకొచ్చారు. ఈ సినిమాలో నటించేందుకు మాధురీ దీక్షిత్ భారీ మొత్తంలో అప్పట్లోనే కోటి రూపాయాల రెమ్యునరేషన్ ఇచ్చారని.. అందుకే ఆమె నో చెప్పలేకపోయిందని టాక్ వినిపించింది. ఈ సన్నివేశంతోపాటు.. లిప్ లాక్ చేసినందుకు ఆమెకు అప్పట్లోనే కోటి రూపాయాలు ఇచ్చారని సమాచారం. అప్పుడు ఇదే విషయం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా తర్వాత ఆమె ఇకపై కిస్ సీన్స్ చేయకూడదని ఫిక్స్ అయ్యారట.

# 12వ వారం హైడ్రామా కెప్టెన్సీ టాస్క్‌లో తీవ్ర ఘర్షణలు భావోద్వేగాలు



బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్ 12వ వారం ముగింపు దశకు చేరుకుంది. ఓవైపు ఈ వారం ఎలిమినేషన్‌పై ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొనగా, మరోవైపు కెప్టెన్సీ కోసం హౌజ్‌మేట్స్ మధ్య జోరుగా పోరు సాగుతోంది. కెప్టెన్ పదవి కోసం ఇమ్మాన్యుయెల్, సంజనా, దివ్య, రీతూ, కళ్యాణ్, డీమాన్ పవన్ పోటీలో నిలిచారు. టాస్క్ ప్రారంభమైన వెంటనే హౌజ్‌మేట్స్ మధ్య పలు విభేదాలు చోటు చేసుకున్నాయి. సంజనా%-%రీతూ, రీతూ%-%దివ్య మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. తనను టాస్క్ నుంచి తప్పించిన రీతూకు సంజనా కౌంటర్ ఇస్తూ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు హౌజ్ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి.మరోవైపు పవన్ తనను పోటీ నుంచి బయటకు నెట్టాడని భావించిన ఇమ్మాన్యుయెల్ ఫైర్ అయ్యాడు. ఈ వారం టాస్క్ హౌజ్‌లో భావోద్వేగాలు, గందరగోళాలు, హీట్ లెవెల్స్ అన్నీ పీక్స్‌లో కనిపించాయి. చివరకు కెప్టెన్సీ రేసులో డీమాన్ పవన్, కళ్యాణ్ మాత్రమే మిగిలారు. వీరిద్దరికీ "రోడ్డు నిర్మాణం" టాస్క్ ఇచ్చారు. కంకర, ఇసుకతో గుంతలు పూడ్చే ఈ కఠినమైన టాస్క్‌లో పవన్ తీవ్రంగా అలసిపోయాడు. ఇసుక మోయడంలో ఒత్తిడి పెరగడంతో పవన్‌కు వెన్నునొప్పి తీవ్రంగా పెరిగి టాస్క్‌ను పూర్తిచేయలేని స్థితికి చేరుకున్నాడు. పవన్ అలా బాధపడుతుండడం చూసి రీతూ చౌదరీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకుంది. పవన్ కోలుకోవాలని దేవుడిని ప్రార్థించడం, అతనిపై చూపిన ఆందోళన సోషల్ మీడియాలో కూడా చర్చగా మారింది. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది.ఇక పవన్, రీతుల రిలేషన్‌పై సంజనా చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే, పవన్‌పై రీతూ చూపుతున్న కేర్ హౌజ్‌లో ఆమెను హైలైట్‌గా మార్చింది. ఒకవైపు విమర్శలు ఎదుర్కొంటూనే మరోవైపు తన ఆటతో, భావోద్వేగాలతో రీతూ ప్రేక్షకుల మద్దతు పొందుతోంది. క్రమంగా స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా ఎదుగుతోందని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం హౌజ్‌లో తనూజ, కళ్యాణ్, డీమాన్ పవన్, ఇమ్మాన్యుయెల్, రీతూ చౌదరీ, సంజనా, భరణి, సుమన్ శెట్టి, దివ్య ఉన్నారు. వీరిలో రీతూ తప్ప మిగిలిన వారందరూ నామినేషన్‌లో ఉన్నారు. ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉండే అవకాశం ఉందని సమాచారం. దివ్య ఎలిమినేట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సీజన్ 9లో 12వ వారం పూర్తవుతున్న ఈ సమయంలో బిగ్ బాస్ హౌజ్‌లో గేమ్, భావోద్వేగాలు, వ్యూహాలు మరింత ఆసక్తికరంగా మారాయి

# నాగచైతన్య ఎలాంటి వాడనేది అప్పుడే తెలుసుకున్నాను!



అక్కినేని ఫ్యామిలీ అంటే బయటి నుంచి చూస్తే పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఫోటో ఫ్రేమ్. నాగార్జున, అమల, చైతన్య, అఖిల్%ూ% నలుగురూ కలిసి నవ్వుతూ, ఫెస్టివల్స్ సెలబ్రేట్ చేసుకుంటూ, ఒకరికొకరు సపోర్ట్ చేస్తూ ఉంటారు. కానీ ఆ ఫోటో ఫ్రేమ్ వెనుక ఎంతో భావోద్వేగ గాయం, గిల్ట్, సమయం, ప్రేమ ఉందనేది అక్కినేని అమల ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు.అమల నాగచైతన్య గురించి మాట్లాడుతూ.. 'చైతన్య చిన్నతనం నాకు అంతగా తెలీదు. వాళ్ల అమ్మ చెన్నైలో ఉండేది, అతను అక్కడే పెరిగాడు. హైదరాబాద్‌కు కాలేజీ కోసమే వచ్చాడు. చిన్నప్పటి నుంచి కాంటాక్ట్‌లో ఉన్నాం కానీ%ూ% నిజంగా అతన్ని తెలుసుకున్నది తను పెద్దయ్యి హైదరాబాద్‌లో స్థిరపడ్డాకే!' అని చెప్పుకొచ్చింది. 1990లో నాగార్జున-లక్ష్మి విడాకుల తర్వాత చైతన్య తల్లితోనే చెన్నైలో పెరిగాడు. 1992లో అమలా నాగార్జునతో పెళ్లి చేసుకున్నారు. వారికి 1994లో అఖిల్ పుట్టాడు.'చైతన్య ఒక లవ్లీ హ్యూమన్ బీయింగ్. అతనిలో వయసును మించిన మెచ్యూరిటీ, జ్ఞానం ఉన్నాయి. అమల మాటల్లో ఒక స్టెప్ మదర్‌గా ఆమె గాయం, గిల్ట్, ఇప్పటి అనుబంధం%ూ% మూడూ కలిసి వినిపించాయి. కానీ ఆమె ఎప్పుడూ చైతన్యను తన కొడుకు అనే అనుకుంది, అతని సక్సెస్‌కు ఎప్పుడూ చప్పట్లు కొట్టింది. చైతన్య-శోభితా పెళ్లి తర్వాత కూడా ఈ బంధం మరింత దగ్గరయిందని కనిపిస్తోంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com